**మంచిమాట**

పొడవైన గోళ్ళను కత్తిరిస్తాం కానీ వేళ్ళను కత్తిరించుకోం. అలాగే అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు అహంకారాన్ని పక్కన పెట్టాలే కానీ అనుబంధాల్ని వదులుకోకూడదు.



నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 61 బుధవారం, నవంబర్ 26, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి
# సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ





**అయోధ్య,నవంబర్ 25:** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి మిగతా2లో...



## జిహెచ్ఎంసి పరిధి
# మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,నవంబర్ 25:** జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ మిగతా2లో...

## మన నాగరికత
# భారతదేశానికి పునాది

● మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం ● అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్



**అమరావతి,నవంబర్ 25:** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం మిగతా2లో...

## చెక్ డ్యామ్ కూల్చివేత
# ఇసుక మాఫియా పనే...

- గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు



**పెద్దపల్లి, 25:** కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి మిగతా2లో...

## నగరంలో ఉన్న విలువైన
# భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,నవంబర్ 25 :** సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు మిగతా2లో...





## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

### ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

**హైదరాబాద్,నవంబర్ 25:** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మిగతా2లో...

## మోగిన స్థానిక ఎన్నికల
# నగారా

- ● మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- ● డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- ● అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- ● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి






**హైదరాబాద్,నవంబర్ 25:** తెలంగాణలో పంచా యతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఈ మేరకునో టిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళ వారం సాయం త్రం నిర్వహించిన మీడి యా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేర కు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిం చబోతున్నట్లు చెప్పారు. డిసెం బర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహిం చబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల మిగతా2లో...

### చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై
# అనుమానం

- లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి
- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ



**హైదరాబాద్,నవంబర్ 25:** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నా యో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల-గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు మిగతా2లో...

బుధవారం,
నవంబర్ 26, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్య
తెలుగు దిన పత్రిక



# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

(మొదటి పేజీ తరువాయి)

ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతు ందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళు ‌గా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

(మొదటి పేజీ తరువాయి)

9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయు లు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీ లను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్ లో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ వనరులను కాపాడు కునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నా రు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వే షన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లిం లందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు.తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే...

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టు కోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చివేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపో యేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాల న్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాం డ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామ ని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తు న్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతు న్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు.



# మన నాగరికత భారతదేశానికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# పని ఒత్తిడితో బిఎల్‌వోల మృతి

- సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు
- నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ,నవంబర్ 25 :** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుండి మంగళవారంనాడు నివేదికలను కోరింది. బీఎల్ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. కేంద్ర ఎన్నికల సంఘం హడావిడి పక్రియపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ మరణాలు నమోదైనట్టు కథనాలు వచ్చాయి. బీఎల్ఓల మరమాణాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇవి ఎస్ఐఆర్ సంస్కరణలు కావని, బలవంతంగా రుద్దుతున్న నిరంకుశత్వమని రాహుల్ విమర్శించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు
- 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళా మహిళ సంఘంలో సభ్యురాలుగా చేరాలి
- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్





**చర్చ :- బ్యూరో కరీంనగర్ :**మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం విడుదల చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధికారిక నివాస గృహంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించారు.హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. అందులో కరీంనగర్ జిల్లా పరిధిలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు సంబంధించి 1524 మహిళా సంఘాలకు 1.72 కోట్ల రూపాయలు వడ్డీలేని చెక్కులను మహిళా సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు.ఇందులో చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు వడ్డీలేని చెక్కులను అందించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు విడుదల చేసిందని హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. వడ్డీలేని రుణాలు పొందిన మహిళా సంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనీ ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించి వడ్డీలు ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు.18 సంవత్సరాల పైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందనీ, ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి..

- అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
- బహుముఖ వ్యూహం అమలు..
- పోలీస్ శాఖ నుంచి
- రక్షణ చర్యలు చేపడుతున్నాం..
- కరీంనగర్ సిపి గౌష్ ఆలం..
- రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్..






**చర్చ :- బ్యూరో కరీంనగర్ :**రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో పోలీస్ కమిషనర్ సిపి గౌష్ ఆలం పాల్గొన్నారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ.. భద్రత చర్యలు అనే అంశంపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పవర్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్న ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సి పి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్ మున్సిపల్ నేషనల్ హైవే ఆర్ అండ్ బి ఆర్ టి సి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో ప్రజలు కూడా సహకరించాలన్నారు. వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటి నియంత్రణకు భద్రత చర్యలు చేపడతామన్నారు. ఇందుకు అవసరమైన చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలనీ, అందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు అనుమతిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాను అధికారులంతా సమిష్టిగా తీర్చిదిద్దాలని సూచించారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు బహుముఖ వ్యూహం.. కరీంనగర్ సిపి గౌష్ ఆలం..

జిల్లాలో ఆయా రహదారులపై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ తరఫున బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నామని, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సిపి గౌష్ ఆలం పేర్కొన్నారు.
కరీంనగర్ టు హైదరాబాద్ వరంగల్ రూటు జగిత్యాల సిరిసిల్ల చొప్పదండి రూట్ లో రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఆయా రహదారుల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించామని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీస్ శాఖ నుంచి పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని దీనివల్ల కొంతవరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేశామని చెప్పారు. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం అతివేగం నిర్లక్ష్యంగా మద్యం తాగి డ్రైవింగ్ చేయడమేనని తెలిపారు. కరీంనగర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ అన్ని పనిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎక్కడ ఏం అవసరం ఉన్నా అధికారులు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు స్కూల్ పిల్లలు ఎవరైనా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా అనుమతించ బడిన వేగం వరకే వాహనాలు నడపాలని అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధిస్తున్నామని తెలిపారు. అదే విధంగా రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకే డిజిపి శివదర్ రెడ్డి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా చేపడుతున్నామని సిపి తెలిపారు..
జాతీయ రహదారిపై పరిమితికి లోబడి వాహనం వేగం ఉండాలని పరిమితికి మించి వాహనాన్ని నడిపినట్లయితే స్పీడ్ గన్ ద్వారా గుర్తించి సిబ్బంది జరిమానా వేస్తామని చెప్పారు. వాహన దారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్టీవో శ్రీకాంత్ చక్రవర్తి ఏసీపీలు విజయకుమార్, వెంకటస్వామి శ్రీనివాస్ జి, యాదగిరి స్వామి, పలువురు సిఐలు ఎస్సైలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ క్షేమమే మీడియా ధ్యేయం కావాలి

- ఘనంగా కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం
- రిపోర్టర్ల సంక్షేమమే యూనియన్ లక్ష్యమన్న విరహాత్ ఆలీ







**చర్చ, హైదరాబాద్ /కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం షాపూర్ నగర్ లోని శుభం బ్యాంకెట్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూ జే ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ ముఖ్య అతిథిగా హరయ్యారు. నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గోలిపెల్లి దయాకర్ రెడ్డి ని అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాయిబాబా, రెడ్డెబోయిన మల్లేశ్ లను, కార్యవర్గసభ్యులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ రిపోర్టర్ల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూ జే ఐజేయూ) పనిచేస్తుందని అన్నారు. అన్ని కష్ట నష్టాల్లో యూనియన్ ప్రతి ఒక్క రిపోర్టర్ కు అండగా నిలుస్తుందని అన్నారు. అదే సమయంలో ప్రతి విలేఖరి కూడా సమాజం పట్ల భాద్యతగా పనిచేయాలని సూచించారు. అతి త్వరలోనే జరల్నిస్టులు శుభవార్త వింటారని తెలిపారు. జర్నలిస్టుల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూ జే ఐజేయూ) మాత్ర సేనని అయన పునరుద్ఘాటిచారు. విలేఖర్ల పేర్లతో కొంతమంది బెదిరింపులకు పాల్పడుతూ రిపోర్టర్ల వృత్తికి మచ్చ తెస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలోనే రిపోర్టర్లకు జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా అన్ని ప్రైవేటు %ఽ% కార్పోరేట్ హస్పిటల్స్ లో కూడా ఉచితంగా వైద్యం అందబోతుందని తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలిపెల్లి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 75 మంది సభ్యులుగా ఉన్న టీయూడబ్ల్యూజే – ఐజేయూ యూనియన్ ఈరోజు 110 మంది సభ్యులతో అతి పెద్ద యూనియన్ గా పటిష్టంగా మారిందన్నారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నిర్మాణం మధ్యలోనే ఆగిందని దానిని అందరి సహయ, సహాకారాలతో పూర్తి చేసి అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ప్రెస్ క్లబ్ నిర్మాణమే కమిటీ ప్రధాన మొదటి ప్రాధాన్య అంశమని అన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ లో రిపోర్టర్లకు పలు సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించ ంకుంటామని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందిస్తూ యూనియన్ సభ్యుల కోసం నిరంతంర పనిచేస్తున్న సంఘం తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. 70 మంది సభ్యుల నుండి 110 మంది సభ్యులకు పెరగడం అభినందనియని అన్నారు. జిల్లా రిపోర్టర్లకు జిల్లా కమిటీ ఎల్లప్పుడు అండా ఉంటుందని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు విరాహత్ ఆలీ చేతులు మీదుగా యూనియన్ సభ్యత్వ కార్డులను అందచేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు విరాహత్ ఆలీని ఘనంగా సన్మానించి, మెమెంటో అందజేశారు. అలాగే అతిధిలుగా హజరైన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్రాం రెడ్డి, జిల్లా కార్యధర్శి వెంకట్రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నాగేంద్రచారి లను కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సంధర్భంగా పలువురు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు నూతన కమీటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు జీ. సితారామారావు, దేవెందర్ గుప్తా, కల్కిమూర్తి, వి. సురేశ్ గౌడ్, శ్రీధర్ కార్యనిర్వాహక కార్యదర్శులు రణదేవ్,శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులు జీ శ్రీనివాస్, ప్రవీణ్, ఎండీ అన్వీర్, డా. ఎల్లంపల్లి నర్సింలు, కోశాధికారి చెరుకూరి శివశర్మ, సంతోష్ యాదవ్, లక్ష్మణ్, లియాఖత్ ఆలీ, గ్రంధాలు, సంతోష్, నవీన్ రాజు, నాగబాబు, శ్రీనివాస్, సలహాదారులు గుంటూర్ శేఖర్, నాగేంద్ర చారి, కే వెంకట్, ముక్కర్ల లాలయ్య, గౌస్ మొయినుద్దిన్, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనీల్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబును కలిసిన డిసిసి అధ్యక్షులు



**చర్చ, మేడ్చల్: మేడ్చల్ :**మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్, ఐటి శాఖ మంత్రివర్యులు దూదిళ్ల శ్రీధర్ బాబుని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ సెక్రటేరియట్ లో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొల్లాన్ హనుమంత్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జి బండి రమేష్ , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ





**చర్చ, దమ్మపేట:**స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా మహిళలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ వడ్డీలేని రుణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాలకు ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నియోజకవర్గంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి 60కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తామరచెరువు పార్క్ లో నాగుపాము కలహలం





**చర్చ, సత్తుపల్లి :** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల తామర చెరువు పార్కులో నాగుపాము కలకలం రేపింది. పాము పార్కు లోపటికి వెళ్లే ప్రాంతంలో అటువైపు ఇటువైపు తిరిగే క్రమంలో పార్కులోకి వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సుమారు అరగంట పాటు ఆ ప్రాంతంలో తచ్చాడటంతో పార్కులోకి సేద తీర్చు కోడానికి వచ్చే ప్రజలు మరియు వాకర్స్ భయభ్రాంతులకు గురవుతున్నారు. పార్కు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారం ఉండటంతో విష సర్పాలకు నిలయంగా మారిందని కొందరు అభిప్రాయప్డుతున్నారు. ఏది ఏమైనా పార్కులోకి వెళ్లి వ్యాయామం చేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలతో వెళ్లేవారు కూడా చూసుకొని వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలు, వృద్ధులు, ప్రజలు అనేకమంది వ్యాయామం చేయుటకు లోపటికి వెళ్లే క్రమంలో చూసుకొని వెళ్లాలని ఈ ప్రాంత ప్రజలు సూచిస్తున్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సోమరాజు సీతారామారావు



**చర్చ, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం యడ్ల బంజరు గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవం



**చర్చ:– హుస్నాబాద్:** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళ వారం రోజున అన్నదాన ప్రారంభోత్సవం జరిగింది ఈరోజు నుండి ఒకటి జనవరి 2026 వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున అయ్యప్ప స్వాములు భక్తులు అందరు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం కమిటీ చైర్మన్ ఆకుల వెంకట్ అయ్యప్ప భక్తులు సురేందర్ రెడ్డి శ్రీకాంత్ శివరాం శ్రీనివాస్ రెడ్డి బుచ్చిరెడ్డి ఆలయ అర్చకుడు భానుమూర్తి తదిపారులు పాల్గొన్నారు


# వేంసూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసిపి వసుంధర



**చర్చ, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా వేంసూరు పోలీస్ స్టేషన్ ను ఏ సి పి వసుంధర యాదవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. స్వాధీనం చేసుకున్న వాహనాల ను నేర మరియు నేరస్తుల ట్రాకింగ్ నెట్వర్క్, సిస్టమ్స్ 2.0, ఈ సమన్లు కఠినంగా ఉపయోగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఎఫ్ఐఆర్ ను పరిశీలించి రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు ఉన్న వారిని నిశితంగా గమనించాలని శాంతి భద్రతలకు ఆటకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విలేజ్ ప్రొటెక్షన్ కానిస్టేబుల్ నియమించాలని, కేంద్రీయ పరికర గుర్తింపు రిజిస్టర్ లో నమోదైన దొంగలించబడిన మొబైల్ ను త్వరగా రికవరీ చేయాలని ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ఆదేశించారు. అనంతరం అంతర్రాష్ట్ర వరి ధాన్య చెక్పోస్టును సందర్శించి ఏర్పాట్లు సమీక్షించారు.

# నల్ల బ్యాడ్జిలతో కార్మిక సంఘాల నిరసన

- నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వినతి



చర్చ, సత్తుపల్లి:కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ , కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి గనులు, డిపార్ట్మెంట్ల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పిలలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో గని మేనేజర్లకు సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రాలు అందించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. ప్రైవేట్ పెట్టుబడి దారులు , విదేశీ పెట్టుబడిదారులకు , పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులు కార్మిక సంఘాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కార్మికులు అనేక పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కలరాస్తుందని తెలియజేశారు. కార్మికుడు పనిగంటలు పెంపు , ఉద్యోగ భద్రత , సమ్మె చేసే హక్కును కోల్పోవడం లాంటి అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా రేపు సాయంత్రం జరగబోయే అన్ని ఏరియాలలో జిఎం కార్యాలయాల వద్ద జరిగే కార్యక్రమాన్ని మన సత్తుపల్లి లో కూడా పెద్ద ఎత్తున సింగరేణి కార్మిక వర్గం పాల్గొనాలని , సింగరేణి ఐక్య కార్మిక సంఘాల కార్యచరణకు ప్రతి కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఫిట్ సెక్రటరీ నరసింహారావు, సిఐటియు నాయకులు సంపత్, కార్తీక్, టీబీజీకేఎస్ నాయకులు చంద్రశేఖర్, ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, ఐ.వి రెడ్డి వివిధ కమిటీ నాయకులు చంద్రమౌళి, రిషీశ్వరరావు, దొడ్డేపల్లి రమేష్, పొట్టి కిరణ్, రషీద్, రాము, అస్గర్ ఖాన్, సీతారామరాజు, కిషన్ రావు, నరేందర్, అశోక్, రమేష్, నజీర్, బాజీ, అఫ్రోజ్, శ్రీనివాసరావు, గోపి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన మంత్రి పొన్నం



చర్చ:- హుస్నాబాద్: తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ .
హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలుకోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలుఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు.భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867 మహిళా సంఘాలకు 85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు అందించారు.ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల హర్షం.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చిందిహుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగిందిమహిళా సంఘాలకు శుభాకాంక్షలు రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారుమారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలిప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.ఆ లోన్ల వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది..18 సంవత్సరాల పైన ఉన్నవారందరూ మహిళా సంఘాల్లో చేరాలి. ఆర్థికంగా ఎదగాలిప్రభుత్వం మీకు అన్ని రకాలుగా అండగా ఉంటుంది..ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుంది

# నియోజకవర్గ గ్రామీణ మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులు అందించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్





చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం : పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం మహిళా సాధికారతకు చేయూత అందించడమేనన, మహిళలకోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో చుంచుపల్లి, పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాల గ్రామీణ పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీలేని రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు మహిళల ఆర్థికాభివృద్ధికి, వ్యాపార విస్తరణకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ నిధులను పొదుపు సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని, వ్యాపారాల్లో రాణించి, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం తనవంతు కృషి చేస్తోందని, ఈ కృషి మరింత మెరుగుపర్చి స్త్రీ శక్తిని ప్రోత్సహించాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మహిళా సంఘాలు పటిష్టంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, అందుకే పొదుపు సంఘాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుందని, దీన్ని పూర్తిస్థాయిలో గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సహకార సంఘ
అధ్యక్షులు మండే హనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, అదనపు డిఆర్ డిఏ నీలేష్, చుంచుపల్లి ఎంపీడీఓ సుభాషిణి, డ్వాక్రా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెనగడపలోధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని








చర్చ బ్యూరో,భద్రాద్రి కొత్తగూడెం :ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతుల శ్రమను దోచుకునే దళారివ్యవస్థకు అడ్డుకట్టపడుతుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులకు మద్దతుధర కల్పించేందుకు, రవాణాభారాన్ని తగ్గించేందుకు సహకార సంఘాల ద్వారా నియోజకవర్గ వ్యాపితంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో పెనగడప పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగాయన్నారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచుపూడి జగన్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో సుభాషిణి, ఏఓ రామేశ్వరి, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, వి మల్లికార్జున్, సుధాకర్, మన్నే వెంకన్న, హుమాయున్, తోట రాజు, జగదాంబ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాం

- ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ సరిరాం...



చర్చ, సత్తుపల్లి:ఖమ్మం రీజియన్ లో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం తెలిపారు. మంగళవారం సత్తుపల్లి డిపోను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రాల దర్శన పేరుతో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని భక్తులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాముల సౌకర్యం ఖమ్మం రీజన పరిధిలో అన్ని డిపోల నుండి బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్పలు వారు సూచించిన రూట్ ప్రకారం బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. యాత్ర దానం దాతలు ముందుకు వచ్చినట్లయితే ప్రత్యేక బస్సులను ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. యాత్ర దానం విజయవంతం చేయడానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రయాణికుల రద్దీను బట్టి ఆయారూట్లలో బస్సుల సంఖ్య పెంచినట్లు ఆయన సందర్భంగా తెలిపారు. వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాదిపదికన బస్సులను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. సత్తుపల్లి బస్టాండ్ ను పరిశీలించారు. గ్యారేజీ సిబ్బందితో సమావేశమయ్యారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను డిపో మేనేజర్ ఊటుకూరి సునీత కు వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద బీసీల జనసభ




చర్చ:- హుస్నాబాద్: ఈరోజు మంగళవారం హైదరాబాద్ గన్ పార్క్ వద్ద జరిగినటువంటి బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి నగర కార్పొరేటర్ మహేష్ యాదవ్ నారగోని సినీ డైరెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ఉన్నటు వంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేం డిమాండ్ కామారెడ్డి డిక్లరేషన్ బిసి 42 రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించి ఒంటెద్దు పోకడతో విద్య ఉద్యోగ రాజకీయంగా చట్ట సవరణ చేసి నైన్త్ షెడ్యూల్లో పెట్టి అమలు చేస్తే తప్ప చట్ట సవరణ చేస్తే తప్ప ఈ 42 శాతం అనేది బోకర్స్ అని ఈ రాష్ట్ర బీసీలు ఏకమై రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను మేం గద్దె దించుతామని బీసీ సభ బీసీ జన సభ బ్యాలెట్ ద్వారా ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని హెచ్చరిస్తా ఉన్నాం బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్

## అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చ రామారావు




చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :చర్ల మండల కేంద్రంలో లెనిన్ కాలనీ లో జరిగిన రైతు సంఘం జనరల్ బాడీ సమావేశంలో కనుకు భద్రం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి మాచ్చ రామారావు మాట్లాడుతూ, 1964లో 32 మంది కుటుంబాలకు ఆనాడు ప్రభుత్వం ఇచ్చినటువంటి భూమిని ఈరోజు వరకు సాగు చేస్తూ ఉంటున్నాము. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి మాకు ఈ రోజు వరకు కూడా ఎటువంటి హక్కు పత్రాలు ప్రభుత్వం వారు కల్పించలేదు. ప్రభుత్వానికి పలుదపాలుగా ప్రతి పత్రాలు సమర్పించాము. 2018 2019లో సర్వే చేసి ప్రభుత్వం గాలికి వదిలేసారు. ప్రస్తుత ప్రభుత్వం అసైన్డ్ భూములకి పట్టాలిస్తామని చెప్పిన గాని ఎటువంటి కార్యచరణ చేయడం లేదని అట్టి అసైన్డ్ భూమికి మాకు హక్కు పత్రాలను కల్పించాలని ప్రభుత్వాన్ని రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చ రామారావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వారు హక్కు పత్రాలను కల్పించని యెడల దశలవారి పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోదొడ్డా వెంకటేశ్వరరావు చింతల మల్లికార్జున్ ఏకుల మహేష్ రుంజ కృపా నాదం సంబంధిత హక్కుదారులు అందరు పాల్గొన్నారు

## జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం




చర్చ:- హుస్నాబాద్ : పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తా రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉదయం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించబడును.వక్త గా నల్సార్ లా యూనివర్సిటీ, హైదరాబాద్ ప్రొఫసర్ వాగీషన్ గారు విచ్చేయుచున్నారు. నియోజకవర్గం లోని కళాశాల విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, అన్ని పార్టీ ల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా లో బ్యానర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, జేఏసీ నాయకులు వేముల జగదీశ్,నాంపల్లి సమ్మయ్య, కోడూరి శ్రీదేవి, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు మార్క అనిల్ గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు బుర్ర పరుశురాం తదితరులు పాల్గొన్నారు.


## భువివాదంలో నిందితులకు రిమాండ్




చర్చ:- అశ్వారావుపేట.భువివాదంలో మొదలైన ఘర్షణ ఒకరిపై ఒకరు దాడి చేసుకుని కత్తులతో గాయ పరచుకునే వరకు వెళ్లిన ఘటన అందరికి తెలిసిందే వివరాల్లోకి వెళితే సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం గ్రామంలో జరిగిన అరటి తోట భూవివాదానికి సంబంధించి ఇరువర్గాల మధ్య ఘర్షణలో మంగ గణేష్ మరియు వెంకటేశ్వరరావులపై కత్తులతో దాడి చేయడంతో తలలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. ఈ ఘటనకు కారకులైన నారంవారిగూడెం కాలనీ చెందిన ముగ్గురు వ్యక్తులు గేదెల విష్ణుమూర్తి, గేదెల సురేష్ మరియు గేదెల వినయ్ లను అశ్వారావుపేట పోలీసులు మనంగళవారం నాడు అదుపులోకి తీసుకుని దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిని సత్తుపల్లి జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించడమైనదని వీరిపై 109(1) హత్యయత్నం, 329(3) అక్రమ చొరబాటు, 296 అసభ్యకర చర్యలు,
351(2)బెదిరింపులు 3(5) బహుళ వ్యక్తుల నేరపూరిత చర్య.పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు


## తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది

- నేటి నుండి ఎన్నికల కోడ్ అమలు.
- పంచాయతీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించిన
- రాష్ట్ర ఎన్నికల కమిషన్



అనుబంధము – I
రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2025
ఎన్నికల వివరములు

| క్రమ. సం. | ఎన్నికల కార్యక్రమము | మొదటి విడత | రెండవ విడత | మూడవ విడత |
|---|---|---|---|---|
| 1 | (ఎ) 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ ఎన్నికల నిర్వహణ నియమావళిలోని 5వ నియమం ప్రకారంగా రిటర్నింగు అధికారిచే ఎన్నికల నోటీసును జారీ చేయవలసిన తేదీ | 27.11.2025 (గురువారము) (ఉ. 10.30 గం. నుండి సా. 5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 30.11.2025 (ఆదివారము) (ఉ. 10.30 గం. నుండి సా. 5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 03.12.2025 (బుధవారము) (ఉ. 10.30 గం. నుండి సా. 5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) |
| | (బి) రిటర్నింగు అధికారిచే వార్డు వారీ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శించవలసిన తేదీ | 27.11.2025 (గురువారము) | 30.11.2025 (ఆదివారము) | 03.12.2025 (బుధవారము) |
| 2 | నామినేషన్లను దాఖలు చేయుటకు ఆఖరి తేదీ | 29.11.2025 (శనివారము) (సా: 5:00 గం.ల వరకు) | 02.12.2025 (మంగళవారము) (సా: 5:00 గం.ల వరకు) | 05.12.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 3 | నామినేషన్ల పరిశీలన | 30.11.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల వరకు) | 03.12.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల వరకు) | 06.12.2025 (శనివారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 4 | చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా | 30.11.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 03.12.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 06.12.2025 (శనివారము) (సా: 5:00 గం.ల తర్వాత) |
| 5 | అప్పీళ్ళకు చివరి తేదీ | 01.12.2025 (సోమవారము) (సా: 5:00 గం.ల వరకు) | 04.12.2025 (గురువారము) (సా: 5:00 గం.ల వరకు) | 07.12.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 6 | అప్పీళ్ళ పరిష్కరణకు చివరి తేదీ | 02.12.2025 (మంగళవారము) (సా: 5:00 గం.ల లోపు) | 05.12.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల లోపు) | 08.12.2025 (సోమవారము) (సా: 5:00 గం.ల లోపు) |
| 7 | అభ్యర్థిత్వము ఉపసంహరణకు చివరి తేదీ | 03.12.2025 (బుధవారము) (మ: 3:00 గం.ల లోపు) | 06.12.2025 (శనివారము) (మ: 3:00 గం.ల లోపు) | 09.12.2025 (మంగళవారము) (మ: 3:00 గం.ల లోపు) |
| 8 | పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయు తేదీ | 03.12.2025 (బుధవారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 06.12.2025 (శనివారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 09.12.2025 (మంగళవారము) (మ: 3:00 గం.ల తర్వాత) |



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం
1వ అంతస్తు, DTCP భవనం, AC గార్డ్స్, హైదరాబాద్ - 500 004.

అధికారిక ప్రకటన

నెం.1085/తె.రా.ఎ.సం.-పం.రా/2025 తేదీ: 25.11.2025

రాష్ట్ర ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్రం లోని గ్రామ పంచాయతీలకు, రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు 29.09.2025 తేదీన, నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-1 ద్వారా అధికారిక ప్రకటన జారీ చేసింది మరియు ఇట్టి అధికారిక ప్రకటన తేది. 29.09.2025 న గెజిట్ నెం.G-761/1 లో ప్రచురించబడింది.

తేది 09.10.2025 న నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-4 ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం తదుపరి అధికారిక ప్రకటన జారీ చేసే వరకు నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-1, తేది.29.09.2025 ను నిలిపివేసినది.

ప్రస్తుతం, రాష్ట్ర ఎన్నికల సంఘం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-K మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం,2018, విభాగం 14లోని ఉప-విభాగం (2), విభాగం 15లోని ఉప-విభాగం (2), విభాగం 197 మరియు విభాగం 198 ద్వారా సంక్రమించిన అధికారములకు అనుగుణంగా తేది 29.09.2025 తో జారీచేసిన నోటిఫికేషన్ నెం. 660/TGSEC-PR/2023-1 మరియు తేది 09.10.2025 తో జారీచేసిన నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-4 లను సవరించడం/రద్దు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం 2018 వ సంవత్సరం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం లోని షెడ్యూల్ VIII లో గల ఈ క్రింద చూపబడిన గ్రామ పంచాయతీలు, అనగా -

1. ఇప్పటికే నిర్ణీత కాల పరిమితి ముగిసినటువంటి గ్రామ పంచాయతీలలో (గౌరవనీయ న్యాయస్థానాల ఉత్తర్వుల ప్రకారం ములుగు జిల్లా, మంగపేట మండలంలోని (25) గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లా, వి.సైదాపూర్ మండలంలోని (2) గ్రామ పంచాయతీలు, ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని (4) గ్రామ పంచాయతీలు మరియు పెనుబల్లి మండలం లోని (1) గ్రామ పంచాయతీ మినహా); మరియు ఏదేని కారణాల వలన ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించబడని గ్రామ పంచాయతీలలో; మరియు
2. కొత్తగా ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీలలో;

సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఎన్నుకోవలసినదిగా ఆయా గ్రామ పంచాయతీలలో నమోదైన ఓటర్లను ఇందుమూలముగా కోరడమైనది. సదరు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల కార్యక్రమ వివరాలు అనుబంధం-I లో ప్రకటించడమైనది.

ప్రతి జిల్లాలో రెవెన్యూ డివిజన్ వారిగా, మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించబడు మండలములు, వాటి గ్రామ పంచాయతీలు మరియు అందులోని వార్డుల వివరములు అనుబంధం -II లో ప్రకటించడమైనది.

సం/- ఐ.రాణి కుముదిని
రాష్ట్ర ఎన్నికల కమిషనర్
తెలంగాణ

//ధృవీకరించబడినది//
కార్యదర్శి (FAC)

చర్చ:- అశ్వారావుపేట :ఎన్నో నెలలుగా వాయిదాలు పడుతూ వస్తున్న స్థానిక ఎన్నికలకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేశారు. అనంతరం ఎన్నికల కమిషనర్ కుముదిని మాట్లాడుతూ మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు జరుపబోతున్నామని అన్నారు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసిన స్థానిక నాయకులలో ఉత్సాహం
మొదలయింది ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణం వచ్చేసిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు ఈ ఎన్నికలలో ఎలా అయిన గెలుపొందాలని ప్రయత్నాలు మొదలు పెట్టేసే పనిలో నిమగ్నమైపోతున్నారు. ప్రతిపక్షం రూపురేకలు లేకుండా చెయ్యాలని అధికార పక్షం అనుకుంటే అధికార పక్షానికి అవకాశం లేకుండా చేయులని ఒకరికికరు ఎవ్వరి ఆలోచనకు తగ్గట్టు వారు ఆలోచనలు చేసేస్తున్నారు. ఏది ఏమైనా గెలుపు గుర్రాలు ఎవ్వరో వేచి చూడాల్సిందే.

# "ఉక్కు మనిషికి ఘన నివాళి"






చర్చ :- కరీంనగర్ :కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి వి. మాధవి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హుజరాబాద్ గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ భారతదేశాన్నీ ఐక్యతకు చేసిన కృషిని సేవలను వివరించారు. డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మై భారత్ కరీంనగర్ ఎం.వెంకట్ రాంబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గారి పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడిగానే కాకుండా స్వతంత్రానంతరము సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుందారని అన్నారు. నేటి యువత సర్దార్ పటేల్ గారిని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో ఒక ఉన్నతమైన లక్ష్యంతో కష్టపడితే మీరు కూడా ఉన్నతమైన స్థితికి చేరుకుంటారని అన్నారు.

ఈ సందర్భంగా హాజరైన అతిథులు విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులు తో బయలుదేరి మోదుగుల గూడెం చౌరస్తా జమ్మికుంట వరకు నిర్వహించడం జరిగింది. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ పాదయాత్రలో బి. రవీందర్ మై భారత్ ప్రోగ్రాం అధికారి, కరీంనగర్, శ్రీ పి. శ్రీనివాస్ గారు పాదయాత్ర కరీంనగర్ జిల్లా కన్వీనర్, మాడా వెంకటరెడ్డి గారు పాదయాత్ర జిల్లా కో-కన్వీనర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ గారు, ఏ. సంతోష్ కుమార్ గారు ఎంసిఆర్ హెచ్ఆర్డి కరీంనగర్ వివిధ కళాశాలల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ఎన్సిసి అధికారులు, ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజ్ విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిధులు, దాదాపు 545 మంది పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

## భూ విజ్ఞాన శాస్త్రపరిశోధనలో కీలక ముందడుగు 'ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

- యూనివర్సిటీ ఏర్పాటుతో రాష్ట్రంలోనే నియోజకవర్గానికి అరుదైన గౌరవం దక్కింది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు





చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రారంభం కానున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో కీలక ముందడుగాని, ఏది భద్రాద్రి జిల్లాకు దక్కిన అరుదైన గౌరవమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా త్వరలో ప్రారంభం కానున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రాంగణాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి పరిశీలించారు. భవన సముదాయాలు, తరగతి గదులు, పరిశోధనాశాలలు, ప్రొఫెసర్ల కార్యాలయాలు, క్రీడా మైదానాలు కూనంనేని పరిశీలించారు . పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్లకు, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూనంనేని మీడియాతో మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం మన నియోజకవర్గానికి దక్కిన అపురూపమైన గౌరవమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి యూనివర్సిటీ ఏర్పాటు కృషికి గర్వపడుతున్నానని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక విద్యా సంస్థ మాత్రమే కాదని భవిష్యత్తు తరాలకు జ్ఞానాన్ని, సరికొత్త పరిశోధనలను అందించే శక్తి కేంద్రమని పేర్కొన్నారు. భూ విజ్ఞాన శాస్త్రంలో ప్రపంచ స్థాయి మేధావులను మన యూనివర్సిటీ అందిస్తుందని, ఈ యూనివర్సిటీ కొత్తగూడెం నియోజకవర్గం పేరును ప్రపంచ పటంలో నిలబెడుతుందని కూనంనేని ఉద్ఘాటించారు. ఎర్త్ సైన్సెస్ కోర్సులతో మన యువతకు బొగ్గు, ఖనిజ, ఇంధన రంగాల్లో అపారమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కూనంనేని వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, మున్సిపల్ కమిషనర్ సుజాత, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసు వారికి సహకరించాలి: ఇల్లందు డిఎస్పీ చంద్రభాను





చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం : కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండ్లతండాలో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో ఈరోజు కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండ్లతండా గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామంలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాల పత్రాలను పరిశీలించి సరిగ్గా పత్రాలు ఉన్న వాహనాలను తిరిగి యజమానులకు అప్పగించారు.అనంతరం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పంచాయితీ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ పోలీసు వారికి ప్రజలు సహకరించాలని కోరారు.చట్టవ్యతిరేక,అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ రవీందర్,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,ఎస్సైలు రవూఫ్,నాగుల్ మీరా,సోమేశ్వర్ రాజేందర్,శ్రీనివాసరెడ్డి లతో పాటు సుమారుగా 100 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన రసీదు ఆధారంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంధ





చర్చ బ్యూరో, ఖమ్మం : ఇందిరమ్మ కమిటీలు రాజకీయ జోక్యం లేకుండా గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి మరియు ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంధ డిమాండ్ చేస్తుంది.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం ఎంపీడీవో సూపర్డెంట్ రవి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు లేని వారిని ఇల స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ కొత్తగూడెం.డివిజన్ కార్యదర్శిజాటోత్. కృష్ణ. పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికి ఇస్తామని గ్యారెంటీ ఇచ్చిన వాటిలో ఈ పథకం ఒకటని ఈ పథకాన్ని గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీ పేర్లతో ఈ పథకంఅగోతిపాలు అయిందని వారు అన్నారు ఈ పథకం పారదర్శకంగా పేదలను గుర్తించడంలో రాజకీయ జోక్యంతో ఉందని ఇది సరైనది కాదని వారు గుర్తు చేశారు గ్రామస్థాయిలో సభలు ఏర్పాటు చేసి పేదలను గుర్తించి ప్రజా పాలన రసీదు ప్రతి ఒక్క పేదలకు ఇచ్చారనివారు గుర్తు చేశారు స్థానిక అధికారులకు స్థానిక ఎమ్మెల్యే అనేక దపాలుగా దరఖాస్తులు విన్నవించిన ఆ దరఖాస్తు ఫలితము లేకపోవటం దేనివల్ల పేదలు కాంగ్రెస్ పాలనపై ఇసుకు చెందుతున్నారని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటలకు ఆచరణ చానా వ్యత్యాసంగా ఉందని వారు అన్నారు ఈ విషయాలు అట్లాగే కొనసాగితే రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం ఎదుర్కోక తప్పదని వారు తెలియజేశారు ఇప్పటికైనా ప్రజా పాలన రసీదు ఆధారంగా అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ కమిటీల జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని ఎడల మండలంలో పేదలను సమీకరించి రాజకీయాల కతీతంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పారుపల్లి బాబురావు జి బాలకోటి గంకల వెంకటమ్మ పద్మావతి కల్తీ శేఖర్ శివకుమార్ రంజిత్ కుమార్ కృష్ణవేణి అనసూయ బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## మహిళలని కోటీశ్వరులు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మట్టా రాగమయి
- డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ



చర్చ, సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణం యంఆర్ గార్డెన్స్ లో జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో కలసి నియోజకవర్గానికి సంబంధించి 4,67,35,000 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నదని ఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టిందని , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందేనని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నదని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు.ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల తాహశీల్దార్ లు, యంపిడిఓలు, యంఎస్ లు, ఎపిఎం లు, గ్రామ దీపిక లు, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల అమలు శ్రామిక వర్గంపై దాడి

- కార్మిక సంఘాల ఆందోళనలకు సిపిఎం మద్దతు
- సామినేని రామారావు హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై సిపిఎం ఆగ్రహం




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు శ్రామిక వర్గ హక్కులను హరించేదిగా ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. మంచికంటి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యాలకు పూర్తిగా అనుకూలంగా కోడ్‌లు రూపొందించారని మండిపడ్డారు.కనీస వేతనం నిర్వచనాన్ని స్పష్టంగా పేర్కొనకపోవడం, సమ్మె హక్కు సహా కార్మిక హక్కులను కట్టడి చేయడం తీవ్ర అన్యాయం అన్నారు. కార్మిక శాఖను 'ఫెసిలిటేటర్'గా మార్చి కార్మిక రక్షణ వ్యవస్థను బలహీనపరిచారని విమర్శించారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించకపోవడం అట్టి కోడ్‌ల అసలు ముఖాన్ని బయట పెడుతోందన్నారు.కేంద్రం రాష్ట్రాలపై అమలుకు ఒత్తిడి చేయడం అప్రజాస్వామికమని, దేశవ్యాప్తంగా 26న కార్మిక సంఘాలు చేపట్టే ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు.గిరిజనులపై కగార్ ఆపరేషన్ కార్పొరేట్ల కోసం కుట్రఎన్‌కౌంటర్ల పేరుతో ప్రభుత్వం గిరిజనులపై యుద్ధం చేస్తోందని మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. కార్పొరేట్లు అడవులపై కన్నేశాయని, వారికోసం మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల పేరిట గిరిజనులను తరిమేస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లు బూటకమని, వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న వారిని పట్టుకెళ్లి కాల్చేశారని అన్నారు.పత్తి కొనుగోలులో అవ్యవస్థరైతులకు ఇబ్బందితేమ శాతం పేరుతో పత్తి కొనుగోలు నిలిపివేయడం అన్యాయం అని పేర్కొన్నారు. తొలుత 7 క్వింటాళ్లు, తరువాత 12 క్వింటాళు కొనుగోలు చేస్తామని ప్రకటన చేసినా భద్రాద్రి కొత్తగూడెంలో పరిస్థితి మారలేదని అన్నారు. తేమతో సంబంధం లేకుండా మొత్తం పంటను కొనాలని డిమాండ్ చేశారు.సామినేని రామారావు హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం సిపిఎం సీనియర్ నాయకుడు సామినేని రామారావు హత్య కేసులో పోలీసులు నిద్ర చేస్తోందని మచ్చా వెంకటేశ్వర్లు మండిపడ్డారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాత విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు.జిల్లా అభివృద్ధి హామీలు నెరవేర్చాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య**

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎన్నికల ముందు జిల్లాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నవరపు కనకయ్య కోరారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాకు ప్రాధాన్యం కలగాలని అన్నారు.సీతారామ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి సాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ప్రధాన సమస్యలను వివరించేందుకు సిపిఎం ప్రతినిధులకు ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కల్పించాలని కోరారు.సమావేశంలో అన్నవరపు సత్యనారాయణ, కే. బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన డిఇఓ నాగలక్ష్మి వైజ్ఞానిక ప్రదర్శనకు రంగం సిద్ధం





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో జరగనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను జిల్లా విద్యాధికారి నాగలక్ష్మి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సైన్స్ ఫెయిర్‌లలో ఎదురైన లోపాలను పునరావృతం కాకుండా, ప్రతి అంశంలోనూ పరిపూర్ణతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భోజన వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల రాత్రి బస, ప్రదర్శనల అమరిక, న్యాయనిర్ణేతలు అనుసరించాల్సిన విధానాలు వంటి అంశాలపై అధికారులు, కమిటీ బాధ్యులతో నాగలక్ష్మి ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతీ కమిటీ బాధ్యుడు తన బాధ్యతను సమిష్టి కృషితో నెరవేర్చాలని సూచించారు.
26న ఉదయం 10 గంటలకు ప్రారంభం
సెయింట్ మేరీస్‌లో 26 ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించనున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు డిఇఓ నాగలక్ష్మి తెలిపారు.
ప్రోటోకాల్ సమస్యలు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సంపత్‌కుమార్, డిసిఇబి కార్యదర్శి నీరజ, మానిటరింగ్ అధికారులు నాగరాజ శేఖర్, సతీష్, సైదులు, కొత్తగూడెం ఎంఈఓ మధుంవాణి, సెయింట్ మేరీస్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రూబీ, ఎంఈఓలు బాలాజీ, జంకిలాల్, ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, మీడియా ఇన్‌చార్జ్ షేక్ దస్తగిరి, జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శన




చర్చ, సత్తుపల్లి: కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ ఉత్పత్తులను ప్రోసెస్సింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలని, రైతు పండించిన పంటలో కనీసం మద్దతు ధర చట్టం సి2౦50 కొనుగోలు గ్యారెంటీ చేస్తూ చేయాలని కార్మిక చట్టాలను కాలరాస్తు నాలుగు లేబర్ కోడ్ లను అమలనుఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్ కె ఎం ) పిలుపుమేరకు సత్తుపల్లిలో నిరసన ర్యాలీ నీలం రామచంద్రన్ భవనం నుంచి పాత బస్టాండ్ కాకర్లపల్లి రోడ్డు, బాలాజీ థియేటర్ మీదుగా రింగ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. రింగ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజరు, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు సామేలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతుల పట్ల కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని దాంట్లోభాగంగానే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికులు కష్టపడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నేడు నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని నేడు కార్పొరేట్



సెక్టార్లకు అప్పజెప్పి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోవడం కోసం చూస్తున్నదని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ను ఉపసంహరించుకోవాలని, భారత దేశం పై అమెరికా 50%సుంకం విధించడాన్ని ఎదురు కోవాలని పత్తి పాడి పరిశ్రమ రంగాలలో స్వేచ్ఛ వాణిజ్యం రద్దు చేయాలని పత్తిపై 11% సూపర్ సుంకాన్ని రద్దు చేసిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అఖిలభరత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షు లు ఒగ్గు నాగిరెడ్డి, బొజ్జ విశ్వనాధం, టీ యూ సి ఐ నాయకులు చెన్నారావు, సత్యం,ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు అలివేలు, భద్రమ్మ, పద్మ, రాధ కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చాల్లగుల్ల కృష్ణయ్య, ఐ. శ్రీను,రావ ుకృష్ణ, సిపిఐ నాయకులు యోబు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వజ్రాయుధం స్వంతం చేసుకో





విద్యాభ్యాసం అనేది జీవితాంతం కొనసాగే ఘనమైన ప్రక్రియ. మనం అవకాశం ఇవ్వాలే గాని చివరి అంకం వరకు నేర్చుకోవచ్చు. దీనికి నేర్చుకోవాలని తపన చాలు. దేనినైనా నమ్ముకుంటే ఏమవుతుందో నాకైతే తెలీదు కానీ చదువు (విద్య) ను నమ్ముకుంటే మాత్రం మన నుదుటి రాతలు మారుతుంటాయి. చదువు (విద్య) కు ఉన్న గొప్ప విశిష్టత ఇదే. అందుకే విద్యావంతులే స్వేచ్ఛవంతులుగా ఏనాడో స్పష్టం చేయబడింది. సత్యాన్ని, జ్ఞానాన్ని అన్వేషించడమే ప్రధాన లక్ష్యంగా ఉన్నచో నిరంతరం జ్ఞానాన్ని ముపార్జించి మన జీవితాలను మరింత అర్థవంతంగా మలుచుకోవచ్చు. ఇది విద్య ద్వారానే సుసాధ్యం.అయితే చదువు (విద్య) యొక్క ప్రాముఖ్యత మరియు ప్రాధాన్యతలను ఎరుగక ఏదో రొటీన్ గ టైం పాస్ కోసం చదవడం అనేది మూర?త్వమే అవుతుంది. నిరక్షరాస్యత, చదువులో ఏమి పట్టు సాధించని వారితోనే అభివృద్ధి ఆమడ దూరంలో నిలిచిపోతుంది. చిత్తశుద్ధితో, నిజాయితీగా విద్యనభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను సులభంగా అధిరోహించవచ్చు. అనేకులు చదువుల తల్లిని నమ్ముకునే, చరిత్రలో ప్రత్యేక వ్యక్తులుగా మహానుభావులుగా నిలిచిపోయారు. అరిస్టాటిల్ ఏనాడో చెప్పినట్లు- విద్య అనే మహా వృక్షం వేళ్ళు చేదుగా ఉన్నా అది అందించే ఫలాలు మాత్రం అతి మధురంగా ఉంటాయన్నారు. ఇది నగ్న సత్యం. క్లుప్తంగా చెప్పాలంటే 'విద్య' వజ్రం లాంటిది. వజ్రాన్ని వివిధ కోణాల నుంచి చూసినప్పుడు వివిధ రంగుల్లో కనిపిస్తుంది. విలువైన వజ్రం కళ్ళకు జిగేల్మనిపిస్తుంది. విలువలతో కూడిన విద్య జీవితాలను ఖచ్చితంగా మార్చి వేస్తుంది. స్పష్టంగా నేను చెబుతున్నా- చీకటి నుండి వెలుగునకు దారి చూపేదే విద్య అందుకే "తమ సోమా జ్యోతిర్గమయ" అని పెద్దలు ఏనాడో అన్నారు. తెలియని విషయాలను తెలుసుకోవడం, ప్రశ్నించడం, ప్రవర్తనను మార్చుకోవడం, ఆలోచనా శక్తిని పెంపొందించుకోవడం. సామర్థ్యాలను వెలికితీస్తూ పదును పెట్టడం ఇవన్నీ విద్య యొక్క నిత్య కృత్యాలు అందుకే, విద్యను ఒక విశిష్ట ప్రక్రియగాను, ఒక ఫలితంగానూ చెప్పవచ్చు. జీవితాంతం కొనసాగే ప్రక్రియ గాను ఉంటుంది. అంటే ఇది పుట్టుకతో ప్రారంభమై చివరి క్షణం అంటే మరణం వరకు జీవితమంతా కొనసాగుతుంది. ఏకవాక్యంలో చెప్పాలంటే "విద్య అనేది క్రియాత్మక మరియు గతిశీల ప్రక్రియ" అవుతుంది. అందుచే విద్యారంగంతో ముడి పడే ప్రతి వ్యవస్థ మరియు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సి ఉంటుంది ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు( కేజీ టు పీజీ) ఆయా దశల్లో విద్యా లక్ష్యాలు నెరవేర్చబడుతూ, సాధించబడుతూ ఉంటేనే లక్ష్యసాధన నెరవేరుతుంది.ముఖ్యంగా మొట్టమొదటి ప్రాథమిక దశలో అంటే బాల్య దశలో సరైన బీజాలు వేయబడాలి. బాలురు నడువవలసిన త్రోవను విధిగా వారికి నేర్పాలి. ఇక ఆపై దశల్లో క్రమంగా వారు ముందుకు వెళుతుంటారు. ఈ విషయంలో తల్లిదండ్రులదే ప్రధాన బాధ్యత తదుపరి ఉపాధ్యాయలోకంది. తల్లి ఒడి మొదటి బడి తల్లి నడక నేర్పిస్తే గురువు నడత నేర్పించాలి. ఈ రెండు అతి ప్రధాన గురుతర బాధ్యతలే! ఈ స్థాయిలో ఏవేని లోపాలు గమనించబడితే ఆపై దశల్లో ఒడిదుడుకులు పోటీ చేసుకుంటాయి. అజ్ఞానం కన్నా నిర్లక్ష్యం చాలా ప్రమాదకరమని గుర్తించాలి. బాల్యదశలో ప్రాథమిక స్థాయిలోని కనీస సామర్థ్యాలతో చదువు నేర్పుతూ విధిగా సంస్కారం నేర్పించబడాలి. అప్పుడే క్రమానుగత అభివృద్ధి గమనించబడి తీరుతుంది. ఈ విషయంలో తల్లిదండ్రులు, గురువులు స్పష్టమైన వైఖరుల్ని కలిగి ఉండాలి. ఎందుకంటే, చిన్ననాటి వేసిన బీజాలే జీవితంలో తమ ఫలాలనిస్తాయి. మంచి బీజాలు పడేలా ఉమ్మడి కృషి తప్పనిసరి. మంచి విత్తనాలు వేయబడితే మంచి పంట - చెడు విత్తనాలు వేయబడితే వేస్టు పంటను చవిచూడాల్సి వస్తుంది. దీంతో కాలం- పెట్టుబడి సర్వం వృధా అవుతుంది. పిల్లలు బాల్య దశలోనే తమ దిశలను సవ్య దిశలో ఉంచుకునేలా వారికి విధిగా మార్గదర్శకం చేయాలి. బాల్య దశలోనే ప్రాథమిక అంశాలు, మంచి చెడులు, విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలు అలవాట్లు, కనీస మర్యాదల పట్ల వారికి సరైన అవగాహన కలిగించాలి. అదే జరిగితే ఇక ఆ దారి నుండి వారు తొలగిపోక ఉత్తములుగా, మాదిరిగా ఉంటారు. ఈ ప్రాథమిక స్థాయిలో (బాల్యదశ) వేయబడే పునాదులే తదుపరి స్థాయిలను (అంతస్తులను) నిర్ణయిస్తూ అందుకు చేరేలా తోడ్పాటు నిస్తాయి. ఇందులో సందేహాలకు తావే లేదు. వీటిపట్ల చిన్ననాటి పిల్లల్లో స్పష్టతను కలిగించాలి. ఏదో రొటీన్ గా చేస్తే ఫలితం ఉండదు. నా బాల్యంలో అరకొర వసతుల మధ్య అవగాహన లేమితో ప్రాథమిక విద్యాభ్యాసం నడిచింది. ఆనాడే పునాదులు కరెక్టుగా పడితే ఈనా నేటి పరిస్థితులు మరింత చాలా మెరుగ్గా, ఉన్నతంగా ఉండేవనుటలో ఏమాత్రం సందేహం లేదు. కాలక్రమేణా విద్య యొక్క ప్రాముఖ్యత ఎరిగి నేను ప్రవర్తించడంతోని నేడు ఈ స్థాయిలో ఉన్నాను. అదే మరింత ముందుగా గమనించబడితే స్థితిగతులు మరింత మెరుగ్గా, గొప్పగా ఉండేవి. అందుచేత, ప్రాథమిక స్థాయి విద్యాభ్యాసం క్రమంగా, ఖచ్చితంగా, స్పష్టంగా, పద్ధతి ప్రకారం అందించబడాలి. పునాదులు సక్రమంగా, బలిష్టంగా, పడితేనే కదా ఆపై ఎన్ని అంతస్తులైనా సునాయాసంగా నిర్మించుకోవచ్చు. ప్రాథమిక స్థాయి విద్య ఖచ్చితంగా కరెక్టుగా అందజేయబడాలి. ప్రాథమిక స్థాయిలోనే అంతర్గత సామర్థ్యాలకు మెరుగుపడ ుతుంది. మేదోశక్తి పెంపొందించబడుతుంది. ఫలితంగా సమాజంలో పరాన్న భుక్కు కాకుండా స్వేచ్ఛగా జీవించే అవకాశాలు మెరుగవుతుంటాయి. ప్రతి పిల్లోడిలో ఏవో అంతర్గత సామర్థ్యాలు-నైపుణ్యాలు విధిగా దాగి ఉంటాయి. విద్య అనే సాధనంతో వాటిని వెలికి తెస్తూ వారిని ప్రయోజకులుగా చేయాలి. అంతేగాని, నీకు ఏమీ రాదు. నీకు ఏమి చేతకాదు అని సర్టిపై చేయడం మన మూర?త్వాన్నే పరోక్షంగా వెల్లడి చేస్తుంది. పిల్లల అంతర్గత సామర్థ్యాలను- నైపుణ్యాలను వెలికి తీయలేని డోల్లతనం బయటపడుతుంది. ప్రాథమిక స్థాయి విద్య ఖచ్చితంగా గుణాత్మక రీతుల్లో క్రమ పద్ధతుల్లో అందించబడాలి. దీనికి అందరూ బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రాథమిక విద్య ప్రాధాన్యతను గుర్తించిన మన రాజ్యాంగం- అందరి పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయడానికి కృషి చేయాలని నిర్దేశించింది. ప్రాథమిక విద్య పటిష్టతతో- ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక సమాజ స్థాపనకు తెలివైన పౌరులు సమాజానికి అందించబడుతుంటారు. బడి ఈడు గల పిల్లలంతా విధిగా బడుల్లోనే ఉండాలి. వారికందరికీ గుణాత్మక విద్య అందించబడాలి. ఈ విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆయా వ్యవస్థలు- ప్రభుత్వాలు స్పష్టతతో ప్రవర్తించాలి. బడి దేవాలయం- పసి పిల్లలే దైవ స్వరూపులుగా భావిస్తూ కృషి చేస్తే దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందనే సత్యం నెరవేర్చబడుతుంది. కేవలం ప్రాథమిక దశ మాత్రమే కాదు తదుపరి ఆయా దశల్లో సైతం గుణాత్మకమైన రీతుల్లో విద్య అందించబడాలి. మన విశిష్ట రాజ్యాంగం విద్య యొక్క ప్రాధాన్యతను, విశిష్టతను ఎరిగి ప్రభుత్వాలకే స్పష్టమైన బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు సమాజంలో విద్యకు సముచిత స్థానం కల్పిస్తే ఈ దిగువ పేర్కొన్న లక్ష్యాలు విధిగా నెరవేర్చబడతాయి.

1) వ్యక్తి స్వేచ్ఛగా జీవిస్తూ, సమానత్వం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.
2) వ్యక్తి చైతన్యవంతునిగా మెరుగైన జీవన పరిస్థితులను కలిగి ఉంటాడు.
3) పేదరికం నిర్మించబడుతూ, అభివృద్ధికి బాటలు వేయబడతాయి.
4) సమాజంలో ఆర్ద్రత కలిగిన మనుషులు గమనించబడతారు.
5) జీవిత సత్యాలను- వాస్తవాలను తెలుసుకుంటూ అస్థిరత్వం తొలగించబడుతుంది.
6) సహనం- సామరస్యం- సర్దుబాటు ధోరణులు గమనించబడుతుంటాయి.
7) విద్య- వ్యక్తులను ఆర్థికంగా- సాంఘికంగా, నైతికంగా, భౌతి కంగా ఎదిగేలా చేస్తుంది. మరీ ముఖ్యంగా అర్థవంతమైన జీవితాలను విద్యే అందిస్తుంది. ఈ విధంగా అనేక ప్రయోజనాలు కేవలం విద్య ద్వారానే సమ కూ ర్చబడుతుంటాయి.

అందుచేతనే, విద్య వజ్రాయుధంగా వర్ణి ంచబడింది. విద్యా రంగంతో ప్రత్యక్షంగానో- పరోక్షంగానూ సహ సంబంధ కలిగి ఉన్న సకల వ్యవస్థలు- అందరూ నిజా యి తీ గ, చిత్తశుద్ధితో లక్ష్యసాధనకు కృషి చేస్తే నవ్య సమాజం గమ నించబడి తీరుతుంది. అందుకే విద్యకు సాటి విద్యే- మరోటీ లేదు.



డాక్టర్ ఎం. ప్రభు దయాల్ - కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్ గిరిజన విద్యా కళాశాల- భద్రాచలం
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ విశ్వవిద్యాలయం- వరంగల్
జీవిత సభ్యుడు- ఐఏటిఈ.

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది

- నేటి నుండి ఎన్నికల కోడ్ అమలు
- పంచాయతీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించిన
- రాష్ట్ర ఎన్నికల కమిషన్

**చర్చ, అశ్వారావుపేట:**ఎన్నో నెలలుగా వాయిదాలు పడుతూ వస్తున్న స్థానిక ఎన్నికలకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేశారు. అనంతరం ఎన్నికల కమిషనర్ కుముదిని మాట్లాడుతూ మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు జరుపబోతున్నామని అన్నారు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసిన స్థానిక నాయకులలో ఉత్సాహం మొదలయింది ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణం వచ్చేసిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు ఈ ఎన్నికలలో ఎలా అయిన గెలుపొందాలని ప్రయత్నాలు మొదలు పెట్టేసే పనిలో నిమగ్నమైపోతున్నారు. ప్రతిపక్షం రూపురేకలు లేకుండా చెయ్యాలని అధికార పక్షం అనుకుంటే అధికార పక్షానికి అవకాశం లేకుండా చేయులని ఒకరికికరు ఎవ్వరి ఆలోచనకు తగ్గట్టు వారు ఆలోచనలు చేసేస్తున్నారు. ఏది ఏమైనా గెలుపు గుర్రాలు ఎవ్వరో వేచి చూడాల్సిందే.

## కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- లేబర్ కోడ్ జీవోలను దగ్ధం చేసిన జాగృతి నాయకులు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురి చేయడమేనని తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద 4 లేబర్ కోడ్ల జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులను ఊడిగం చేసే చర్యలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అన్యాయమని అన్నారు. కార్మికుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో కార్మికుల అందరిని ఐక్య పరిచి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు రాజేందర్, ఆటో కార్మికుల సంగం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, అది, రవి కుమార్, ప్రవీణ్, పవన్, జై కృష్ణ, సాయి, శోభన్ యాదవ్, ముజాజ్, బాబురావు, అజేయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా




**చర్చ, కొత్తగూడెం లీగల్:**గంజాయి రవాణా కేసులో అరెస్ట్ అయిన ఇద్దరు నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష, ఇద్దరికీ లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఎన్డిపిఎస్ స్పెషల్ జడ్జ్) ఎస్.సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత భద్రాచలం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బి.మహేష్ 2020 సెప్టెంబర్ 15న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా టాటా కంపెనీ మినీ గూడ్స్ వ్యాన్ అతివేగంగా వస్తుండగా ఆపి పరిశీలించగా 10 ప్లాస్టిక్ గంజాయి ప్యాకెట్లు 226.500 కిలోలు మొత్తం రూపాయలు విలువ రూ.33 లక్షల 97,250 కలిగినవి, ఒడిస్సా రాష్ట్ర మల్కానగిరి జిల్లాకు చెందిన సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయి లను అదుపులోకి తీసుకొని ఫిర్యాదు వారిపై చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ టి స్వామి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయ్ పై నేరం రుజువు కాగా, ఇద్దరికీ పది సంవత్సరముల జైలు శిక్ష, ఇద్దరికీ ఒక లక్ష రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనీ ఝుడల ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి రాఘవయ్య , లైజన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి సీ సుధీర్ బాబు లు సహకరించారు.

# జీహెచ్ఎంసి విస్తీర్ణకు సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదం

**చర్చ, హైదరాబాద్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధ్యక్షతన మంగళవారం ఉదయం సచివాలయంలో జరిగిన సుదీర్ఘ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర లభించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో జీహెచ్ఎంసీ విస్తరణ, విద్యుత్ రంగ సంస్కరణలు, క్రీడా, విద్య రంగ అభివృద్ధి వంటి పలు అంశాలపై కేబినెట్ విపులంగా చర్చింది.. నిర్ణయాలు తీసుకుంది.



### 1. మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం

హైదరాబాద్ పట్టణీకరణ వేగం పెరుగుతున్న నేపథ్యంలో రాజధాని పరిసర ప్రాంతాలను ఒకే పట్టణ పరిపాలన కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓ ఆర్ ఆర్) వెంట ఉన్న 27 మున్సిపాలిటీలు/మున్సిపల్ కార్పొరేషన్లు జీహెచ్ఎంసీతో విలీనం కానున్నాయి.
పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయం జాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ జీహెచ్ఎంసీలో వీలినం అవ్వనున్నాయి.
విలీనం తర్వాత.. జీహెచ్ఎంసీ పరిధి భారీగా విస్తరించనుం ది. జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. కొత్త ప్రాంతాలకు అదనపు నిధులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌరసేవల విస్తరణకు అవకాశాలు ఉంటాయి.

### 2. విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు

రాష్ట్రంలోని పెరిగిపోతున్న విద్యుత్ డిమాండ్, డిస్కంల నష్టాల నేపథ్యంలో క్యాబినెట్ ప్రధాన నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం ఉన్న టీజీ పిడిసియల్, టీజీ ఎన్ పీ డి సి యల్ పై పేరుకుపోయిన రూ. 59,671 కోట్ల నష్ట భారం తగ్గించేందుకు ప్రభుత్వం జనవరి 2026 కల్లా మూడో డిస్కంను ఏర్పాటు చేయనుంది. మెట్రో వాటర్ బోర్డు వంటి రంగాలకు విద్యుత్ సరఫరా బాధ్యతలను ఈ కొత్త డిస్కం తీసుకోనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

### 3. సోలార్ థర్మల్ ప్రాజెక్టులకు గ్రీన్ లైట్

రాష్ట్రంలో 3,000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు కోసం టెండర్లు ఆహ్వానించనున్నారు. అదే విధంగా రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం లభించింది. పాల్వంచ, మక్తల్ ప్రాంతాల్లో కొత్త ప్లాంట్ల అవకాశాలు పరిశీలించనున్నారు. కొత్త పరిశ్రమలు తమకావస రమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

# ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక లాభాలు..


- సహకార సంఘాల పాలకవర్గాలు
- టార్గెట్ రీచ్ కావాలి..
- ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి..
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే

**చర్చ :- కరీంనగర్ :** ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అత్యధిక లాభాలు గడించవచ్చని ఒకసారి పంట సాగు చేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాలు కార్యదర్శులకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి జిల్లాలో 3000 ఎకరాల్లో రైతులు ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టేలా కృషి చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాల సభ్యులు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అత్యధిక లాభాలు గడించవచ్చని తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు పెద్ద సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సహకార సంఘం పరిధిలో ప్రభుత్వం విధించిన టార్గెట్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టాలని సూచించారు. నాలుగు నెలల లోపు జిల్లాలో




3,000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగు ప్రారంభమయ్యేలా చూడాలని అందరూ సమిష్టిగా టార్గెట్ రీచ్ కావాలని కోరారు. వన్ టైం ఇన్వెస్ట్మెంట్ పంట ఆయిల్ ఫామ్ తోటల పెంపకం అని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వల్ల లాభాలు సాగు.. అంతర పంటల సాగు తదితర వివరాలపై ఉద్యానవనం శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఒక్కసారి పంటను సాగు చేస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తూనే ఉంటుందని అధిక లాభాలు గడించవచ్చని వివరించారు.
ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి కమలాకర్ రెడ్డి వివిధ ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు వ్యవసాయ ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పినా వినను



**సంగారెడ్డి** :తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సంగారెడ్డి నియోజకవర్గానికి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని.. తన స్థానంలో తన భార్య నిర్మలను పోటీలో నిలబెడతానని తెగేసి చెప్పారు. ఈ విషయంలో పార్టీ అగ్ర నాయకత్వం జోక్యం చేసుకున్నా.. తాను వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేయడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'రాహుల్, రేవంత్ చెప్పినా నేను పోటీ చేయను'.జగ్గారెడ్డి తీసు కున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ అధిష్ఠానం లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమైనా అభ్యంతరం చెబితే తాను వినే ప్రసక్తే లేదని ఆయన బల్లగుద్ది చెప్పడం చర్చనీయాంశమైంది. సాధారణంగా కాంగ్రెస్‌లో అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారు. కానీ.. జగ్గారెడ్డి ఏకంగా అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్లను ప్రస్తావించి.. వారి మాట కూడా తాను పాటించనని చెప్పడం ఆయన రాజకీయ పట్టుదలకు నిదర్శనం. నియోజకవర్గంపై తనకున్న పట్టు, గతంలో తాను ఎదుర్కొన్న కష్టకాలం దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సంగారెడ్డి ప్రజలు తనను మూడుసార్లు గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఇచ్చారని.. తాను చేయగలిగింది చేశానని జగ్గారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. అయితే తాను రాజకీయాలకు శాశ్వతంగా దూరమవడం లేదని.. కేవలం పదేళ్ల పాటు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు. ప్రస్తుతం తన వయస్సు 59 ఏళ్లని.. మరో పదేళ్ల తర్వాత మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి ప్రజలు తనను గత ఎన్నికలో ఓడించినా.. ఇంట్లో కూర్చోలేదని.. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో తాను పాల్గొంటున్నారు.ఈ పదేళ్ల విరామ సమయంలో పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి అవకాశం ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. తన భార్య నిర్మల ఇప్పటికే టీజీఐఐసీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో కుమార్తె జయారెడ్డి నియోజకవర్గ వ్యవహారాలు చూసుకు నేవారు. కానీ ఆమెకు వివాహం కావడంతో ఇప్పుడు నిర్మల నియోజకవర్గ కార్యకలాపాలను చురుగ్గా పర్యవేక్షిస్తు న్నారు. ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండగానే.. జగ్గారెడ్డి ఈ ప్రకటన చేయడం వెనుక రాజకీయ కోణం ఉందని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కొత్త పోకడలు వస్తున్నాయి. మహిళలకు, యువతకు అవకాశాలు కల్పించాలనే డిమాండ్ పెరుగు తోంది. ఈ పరిణామాలను ముందే పసిగట్టిన జగ్గారెడ్డి, నియోజకవర్గంలో తన రాజకీయ వారసత్వాన్ని పటిష్ఠం చేసుకునేందుకు.. అదే సమయంలో పార్టీలో మార్పునకు సంకేతం ఇచ్చేందుకు భార్య నిర్మలను రంగంలోకి దింపుతు న్నారని భావిస్తున్నారు. ఈ వ్యూహం ద్వారా నియోజకవర్గంపై తన పట్టును నిలుపుకోవడంతో పాటు.. పార్టీలోనూ తన ప్రాధాన్యతను చాటుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది.

# మతపరమైన దీక్షలపై పోలీసు శాఖ కఠిన ఆదేశాలు



**హైదరాబాద్, నవంబర్ 25:** మతపరమైన దీక్షలపై పోలీసు శాఖ కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. మతపరమైన దీక్షలు చేపడితే తప్పనిసరిగా సెలవులు తీసుకోవాలని నిబంధన విధించింది. డ్యూటీలో ఉండగానే అయ్యప్ప దీక్ష వంటి మతాచా రాలు చేయకూడదని సూచించి ంది. డ్యూటీలో నిబంధనలు ఉల్లంఘించినందుకు సౌత్ ఈస్ట్ జోన్ కంచన్‌బాగ్ ఎస్సై కృష్ణకాంత్‌కు పోలీసు శాఖ మెమో జారీ చేసింది. అంతేకాకుండా పోలీసులు జుట్టు, గడ్డం పెంచుకోవద్దని స్పష్టం చేసింది.అలాగే షూస్ లేకుండా సివిల్ డ్రెస్సులో (బ్లాక్ డ్రెస్) డ్యూటీ చేయవద్దని హెడ్ ఆఫీస్ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పోలీస్ శాఖలో చాలా మంది అయ్యప్పమాల దీక్ష ధరిస్తున్నారు. కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు మాలలు ధరిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీస్‌శాఖ ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇక డ్యూటీలో ఉన్న పోలీసులు కచ్చితంగా యూనిఫామ్ ధరించాల్సి ఉంటుంది. ఒకవేళ దీక్షలో ఉంటే ముందస్తుగా ఉన్నతాధికారుల అనుమతులు తీసుకుంటే రెండు నెలల పాటు సెలవులు మంజూరు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీక్ష ధరించి విధులకు రావొద్దని.. నల్ల దుస్తులు, నల్ల కండువాలు ధరించి యూనిఫామ్ లేకుండా విధులకు హాజరుకావొద్దని పోలీసు శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అయితే పోలీసు శాఖ ఆంక్షలపై రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతీ సంవత్సరం కూడా పోలీస్ శాఖ ఇలాంటి ఆదేశాలు ఇస్తోందన్నారు. హిందువులకే ఇలాంటి రూల్స్ ఉంటాయా అంటూ ప్రశ్నించారు. రంజాన్ వేళ ఇలాంటి ఆదేశాలు ఎందుకు ఇవ్వరు అంటూ రాజాసింగ్ విరుచుకుపడ్డారు.

# తెలంగాణలోని ఆ దీవికి మహర్దశ రూ.47.44 కోట్లతో అభివృద్ధి



**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులను అలరించే చారిత్రక, ఆధ్యాత్మిక, అటవీ ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. వీటిని సరైన విధంగా అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి పర్యా టకుల సంఖ్య పెరగడమే కాక.. ఆదాయం కూడా భారీగా పెరు గుతుందని భావిస్తున్న రేవంత్ సర్కార్ ఆ దిశగా అనేక కీలక నిర్ణ యాలు తీసుకుంటుంది. పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయ డానికి భారీ ఎత్తున నిధులు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఓ దీవి అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు విడుదల చేయడానికి ముందుకు వచ్చింది. ఆ వివరాలు..చుట్టూ ఎటు చూసినా కనుచూపు మేర శ్రీశైలం బ్యాక్ వాటర్స్‌తో అలరారుతున్న దీవిని మరింత అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇంతకు ఆ దీవి ఎక్కడ ఉంది అంటే.. అది నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం సమీపంలో కృష్ణానది మధ్యలో ఉంది. ఈ ఐలాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనుంది. ఇందుకోసం రూ.47.44 కోట్ల నిధులు కేటాయించి ంది.ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులతో ఈ ప్రాంతంలో కాటేజీలు, ధ్యాన కేంద్రం, రెస్టారెంట్లు, స్విమ్మింగ్‌ఫూల్, పిల్లల కోసం ఆటస్థలం, పార్కు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ఇటీవల తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనుల వల్ల దీవి అభివృద్ధి చెంది పర్యాటకుల సంఖ్య పెరగడమే కాక.. స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని.. మరీ ముఖ్యంగా మత్స్యకారులకు, నిరుద్యోగులకు చాలా మేలు జరుగుతుందని అంటున్నారు.ఈ ఐలాండ్ ఏముకల్‌కు కిలోమీటరు దూరంలో ఉంది. అలానే కొల్లాపూర్ మండలం సోమశిల నుంచి ఈ దీవి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. కృష్ణానదిపై నిర్మించబోతున్న సోమశిల-సిద్ధేశ్వరం ఐకాన్ వంతెన 2 కొండల మధ్య నుంచి కేవలం కిలోమీటర్ దూరంలోనే ఈ దీవి ఉంటుంది. పర్యాటకుల కోసం ఈ ఐలాండ్‌లో అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.ఈ దీవిని అభివృద్ధి చేయడం వల్ల ఇక్కడకు పర్యాటకుల సంఖ్య పెరగడం మాత్రమే కాక మల్లేశ్వరం, ఏముకల్ గ్రామాల్లోని మత్స్యకారులకు చేపల వేటతో పాటు ఇతర ఉపాధి పనులు కూడా లభించనున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఊరు పర్యాటకులతో కళకళలాడుతుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వారు ఆశిస్తున్నారు.

# తెలంగాణలో పెన్షన్ పొందేవారికి శుభవార్త




చేయూత పింఛన్లు పొందే వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వేలిముద్ర సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో అధికారులు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. పింఛన్ తీసుకునే సమయంలో ఇకపై వేలిముద్రపై ఆధారపడకుండా ముఖ గుర్తింపు యాప్ ద్వారా ధృవీకరణ చేయడం ప్రారంభించారు. వయస్సు ఎక్కువగా ఉండడం, ఆరోగ్య సమస్యలు, చర్మ సంబంధిత ఇబ్బందుల కారణంగా చాలామంది లబ్ధిదారులకు వేలిముద్ర స్కాన్ అవడం కష్టమవుతోంది. వేలిముద్ర తిరస్కరించబడితే ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి రావడం వృద్ధులకు పెద్ద ఇబ్బంది. ఈ పరిస్థితిని మార్చేందుకే అధికారులవి కొత్త చర్యలు ప్రారంభించారు. మేడ్చల్ జిల్లాలో మొత్తం 2.67 లక్షల మంది పింఛన్‌దారుల్లో పెద్ద సంఖ్యలో వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఉన్నారు. వీరిలో చాలామంది బ్యాంకులు లేదా తపాలా కార్యాలయాలకు రాలేని పరిస్థితుల్లో ఉండడంతో సెర్ప్ సిబ్బంది నేరుగా వారి ఇళ్లకే వెళ్లి ముఖ గుర్తింపు ప్రక్రియను పూర్తిచేస్తున్నారు. బ్యాంకులకు వచ్చే లబ్ధిదారుల గుర్తింపును కూడా ఇదే యాప్ ద్వారా త్వరగా పూర్తి చేస్తున్నారు.ముఖ గుర్తింపు ద్వారా ధృవీకరించిన సమాచారం సంబంధిత శాఖలకు పంపించేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీంతో పింఛన్ చెల్లింపులు ఆలస్యం కాకుండా సులభంగా పూర్తవుతున్నాయి. సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఈ విధానం లబ్ధిదారులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్త చెప్పారు. కాగా ఈ పద్ధతిని మొత్తం రాష్ట్రంలో అమలు చేయాలనే ప్రణాళిక ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.

# గోమతి ఎలక్ట్రానిక్స్‌లో అగ్నిప్రమాదం ఘటన



**హైదరాబాద్, నవంబర్ 25:** నగరంలోని పాతబస్తీ శాలిబండలో గోమతి ఎలక్ట్రానిక్ షాప్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. షాపులోని ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఇక అగ్ని ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కారు వెళ్లి గోమతి ఎలక్ట్రానిక్ షాప్‌ను ఢీకొట్టడ ంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధార ణకు వచ్చారు. కారు డ్రైవర్‌ను మొగల్‌పురా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.ప్రమాదానికి గురైన కారు నెంబర్ 8483గా గుర్తించారు. కారు డ్రైవర్ మణికంఠను విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. కారు బ్లాస్ట్ కావడంతో ఉగ్రవాద చర్యగా భావించిన స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో ఉగ్ర కుట్ర కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ ఘటనలో చనిపోయింది కారు డ్రైవర్ కాదని పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫోరెన్సిక్ బృందం ఆధారాలను సేకరిస్తోంది. ప్రమాదంపై భిన్నాభిప్రాయాలు.కాగా. గత రాత్రి 10:25 గంటలకు జరిగిన ఈ ఘటనపై భిన్నాభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదానికి కారణమైన కారు చార్మినార్ నుంచి లాల్‌దర్వాజా వెళుతూ ఒక్కసా రిగా గోమతి షాపును ఢీకొట్టిందని. కారులో ఉన్న ఏసీ కంప్రెజర్ పేలి మంటలు షాపుకు అంటుకున్నాయని, అక్కడ షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి ప్రమాదం జరిగిందనేది ఒక వాదన. షాపులో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు బయటకు వ్యాప్తి చెందాయని.. ఈ సమయంలో అటుగా వెళ్తున్న కారుకు మంటలు అంటుకోవడంతో అందులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి ఇంత ప్రమా దం జరిగింది అంటూ రెండు భిన్న కోణాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మొగల్‌పురా పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం ఎందువల్ల జరిగింది?.. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# ఐబొమ్మ రవి కేసుపై పీపీటీ సంచలన విషయాలు వెల్లడించిన సీపీ




**హైదరాబాద్:** ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు.సీపీ శ్రీనివాస్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దానిపేరును చాలామంది వాడుకుంటున్నారు.సినిమా సమీక్షలకు కూడా ఐబొమ్మ సైట్ పేరు వాడుకుంటున్నారు. భవిష్యత్‌లో వెబ్-3 టెక్నాలజీ కూడా రాబోతుంది. వెబ్-3 టెక్నాలజీతో పైరసీ చేస్తే పట్టుకోవడం కష్టం' అని అన్నారు. కాగా, నిన్న(సోమవారం) సాయంత్రంతో ఐబొమ్మ రవి కస్టడీ ముగిసింది. చివరి రోజు కస్టడీలో అధికారులు 3 గంటల పాటు అతడ్ని విచారించారు. విచారణలో రవి నుంచి పోలీసులు ఎలాంటి సమాధానాలు రాబట్టలేకపోయారని తెలుస్తోంది.

# ఆ జిల్లాలోని గ్రామాలకు మహర్దశ మున్సిపాలిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ




**వరంగల్ జిల్లా** :తెలంగాణ రాష్ట్రంలో మరొక కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. వరంగల్ జిల్లా లోని కీలకమైన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ముందడుగు పడింది. నెక్కొండ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా గుర్తించాలని కోరుతూ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. నెక్కొండ విస్తీర్ణం, జనాభా దృష్ట్యా దీనిని మున్సిపాలిటీగా మార్చాల్సిన అవసరం ఉందని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి రానున్న నేపథ్యంలో కీలక ఆదేశాలు ఇచ్చింది.మున్సిపాలిటీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే వెంటనే జారీ చేయాలని హైకోర్టు.. ప్రభుత్వాన్ని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను స్పష్టం చేసింది. ఈ తాజా ఆదేశాలు నెక్కొండ ప్రాంతంలో పరిపాలనా సంస్కరణలకు, అభివృద్ధికి త్వరలోనే బాటలు వేసే అవకాశం ఉంది. నెక్కొండను మున్సిపాలిటీగా మార్చే ప్రక్రియలో ఆరు గ్రామ పంచాయితీలను కలపాలని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. దానికి తగినంత జనాభా, ఆదాయ వనరులు, చుట్టుపక్కల ప్రాంతాలతో అనుసంధానం ఉండాలి. నెక్కొండ ఈ అర్హతలను కలిగి ఉండటంతోనే హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీగా మారడం వలన ఈ ప్రాంతాలకు పట్టణ స్థాయి మౌలిక వసతులు, అదనపు నిధులు, మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందుబాటులోకి వస్తాయి.హైకోర్టు ఆదేశాలతో నెక్కొండ ప్రజల ఆకాంక్షలు నెరవేరడం స్థానికంగా రాజకీయంగా ఒక విజయం. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రక్రియను ఎంత వేగంగా పూర్తి చేస్తాయనేది ప్రస్తుతం కీలకంగా మారింది. ఈ చర్య, రాబోయే స్థానిక రాజకీయాలలో ఒక కీలక పరిణామంగా మారనుంది. మున్సిపాలిటీగా మారాక ఈ ప్రాంతం ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉంది.

# ఎన్నికల కమిషన్ ఎక్కడకు పోయింది




**హైదరాబాద్:**ప్రభుత్వం ఇచ్చినచీర కట్టుకొని ఓట్లు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మరి రెండు సంవత్సరాల నుంచి ఎందుకు చీరలు ఇవ్వలేదని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన చీర కట్టుకొని ఓటు వేయండని బహిరంగంగా ముఖ్యమంత్రి అంటున్నారని. మరి ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? ఎక్కడకు పోయింది? ఉందా నిద్రపోయిందా అని ప్రశ్నించారు. బీజేపీ ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఉంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వైఖరి ఉందని విమర్శించారు.రెండేళ్ల నుంచి ఎక్కడకు పోయారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు ఎక్కడకు పోయాయని నిలదీశారు. అవ్వ తాతకు ఇస్తానని చెప్పిన పెన్షన్ ఎక్కడకు పోయిందని అడిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగులకు బీసీ రిజర్వేషన్ల పై మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నో రకాల మోసాలను ఈ కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో ఒక్క బీసీ సర్పంచ్ లేదు అని..బీసీ రిజర్వేషన్లపై ఎక్కడ నియమ నిబంధనలు పాటించడం లేదని తెలిపారు.బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువుగా ముంచిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను తుంగలో తొక్కిందని విమర్శించారు. విద్యార్థుల్లారా మీ భవిష్యత్తు కోసం మా బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని అన్నారు. అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవుల గురించి బిల్లు పాస్ చేశారు కానీ ఇప్పుడు విద్య, ఉద్యోగాలు ఎక్కడకు పోయాయి. ఆ బిల్లును ఎందుకు రాష్ట్రపతికి పంపలేదని ప్రశ్నించారు. అనేక హామీలను ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. బీసీలకు మంత్రి పదవులు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

# తిరుమల పరకామణి చోరీ కేసు



**తిరుపతి:** తిరుమల పరకామణి చోరీ కేసులో వైసీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి కి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు విచారణకు రావాలని పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను చోరీ చేస్తూ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ 2023 ఏప్రిల్ 7న పట్టుబడ్డారు. అప్పటి టీటీడీ విజిలెన్స్ ఎస్ఐ సతీశ్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అదే ఏడాది మే 30న రవికుమార్‌పై విజిలెన్స అధికారులు చార్జ్‌షీట్ ఫైల్ దాఖలు చేశారు. అయితే హైకోర్టు ఆదేశాలతో సీఐడీ ఈ కేసు దర్యాప్తు చేపట్టింది. డిసెంబర్ 2వ తేదీలోగా నివేదిక ఇవ్వాల్సి ఉన్నది.కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు టీటీడీకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదనతో అతని ఆస్తులపై వైసీపీ నాయకులు కన్నేసారని ఆరోపణలు ఉన్నాయి. 2023 సెప్టెంబర్ 9న లోక్ అదాలత్‌లో కేసును వైసీపీ నాయకులు రాజీ చేయించి రవికి చెందిన కొన్ని ఆస్తులు విరాళంగా తీసుకుంటున్నట్లు టీటీడీ బోర్డు తీర్మానించి పరాకమణి కేసును పక్కకుపెట్టింది. అయితే ఏపీలో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పరకామణి వ్యవహారం మరోసారి వెలికితీసింది. దీంతో సీఐడీ అధికారులు విచారణను వేగవంతం చేశారు. అయితే దీంట్లో భాగంగా మాజీ ఏవీఎస్‌వో సతీష్ అనుమానస్పదంగా మృతి చెందిన విషయం తెలిసిందే.

# ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు




**అమరావతి, నవంబర్ 25:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు.అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ఈ సాయంత్రం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

# లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్‌కు పోలీస్ కస్టడీ



**అమరావతి, నవంబర్ 25:**నకిలీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారుఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్ రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం వెనుక జోగి రమేష్ ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చిందిఏపీ లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైసీపీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించిన విషయం తెలిసిందే.

# అంబర్‌పేటలో తుపాకీ మిస్‌ఫైర్



**హైదరాబాద్:** అంబర్‌పేటలో తుపాకీ మిస్‌ఫైర్ కలకలం రేపింది. అంబర్‌పేట సీసీఎల్ గ్రౌండ్‌లో తుపాకీ మిస్‌ఫైర్ కావడంతో ఏపీ కేడర్‌కు చెందిన కానిస్టేబుల్ గోవర్ధన్ రెడ్డి భుజంలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కానిస్టేబుల్ ం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి చారం తెలియాల్సి ఉంది.

# ఉగాదిలోగా 5 లక్షల ఇళ్లు పూర్తి: మంత్రి పార్థసారథి




**అమరావతి, నవంబర్ 25:** ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు. గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని కూడా వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మరో అయిదు లక్షల ఇళ్లు ఉగాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంత వరకు ప్రారంభం కాని ఇళ్లు 3 లక్షల 30 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. 15.59 లక్షల ఇళ్లు ఈ అయిదేళ్ళలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేందుకు కామన్ వాల్‌తో కలిపి కట్టుకోవడానికి జీవో ఇస్తామన్నారు. 18 లక్షల ఇళ్లు శాంక్షన్ అయితే 30 శాతం మాత్రమే పూర్తి చేశారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే స్కీంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకున్న రాక్రీట్ నిర్మాణ సంస్థ.. స్కీంకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. 47 వేల 850 ఇళ్లు తీసుకుని నిర్మిస్తామని చెప్పి ఎక్కడా పూర్తి చేయలేదన్నారు. 80 కోట్ల రూపాయలు అవకతవకలు చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. రాక్రీట్ సంస్థపై క్రిమినల్, సివిల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికైనా ఆప్షన్ 3లో పేమెంట్ కింద చివరి దశలో ఉన్న నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

# పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టుపై ఏపీ దూకుడు



**గోదావరి :** బనకచర్ల ప్రాజెక్టును రద్దు చేసినట్లు పేర్కొన్న ఏపీ సర్కారు ఇప్పుడు పోలవరం-నల్లమలసాగర్(పీఎన్) లింక్ ప్రాజెక్టుపై దూకు డు పెంచింది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి టెండర్‌ను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. ఏపీ పునర్విభజన చట్టంలోని నిబంధనలన్నీ తుంగలో తొక్కిన ఏపీ ప్రభు త్వం తొలుత పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు సిద్ధమైంది. వరద జలాల పేరిట 200 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా బేసిన్ నుంచి బనకచర్ల మీదుగా పెన్నా బేసిన్‌కు మళ్లించేందుకు రూ.80,112 కోట్లతో లింక్ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధంచేసింది.డీపీఆర్ తయారీకి సైతం టెండర్లను ఆహ్వానించిం ది. కేంద్ర సంస్థలు, కో బేసిన్ రాష్ట్రాలు, ఏపీలోని మేధావులు ఈ ప్రాజెక్టును వ్యతిరేకించడంతో వెనకడుగు వేసింది. బనకచర్ల లింక్‌లో పలు మార్పులు చేసి కొత్తగా పోలవరం-నల్లమలసాగర్ లింక్‌ను తెరమీదికి తీసుకొచ్చింది. తొలుత బనకచర్ల ప్రాజెక్టులో భాగంగా గోదావరి వరద జలాలను ప్రకాశం-బొల్లాపల్లి రిజర్వాయర్ మీదుగా పోతిరెడ్డి పాడు దిగువన బనకచర్ల హెడ్‌రెగ్యులేటరీ వరకు తరలించాలని భావించింది.ప్రస్తుతం అందులో స్వల్ప మా ర్పులు చేసింది. బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు కాకుండా నల్లమల రిజర్వాయర్‌కు గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధంచేసింది. ఇందుకు రూ.58 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది. తాజాగా పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏపీ సిద్ధమైంది. రూ.9కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్‌ను ఏపీ జలవనరులశాఖ జారీ చేసింది. 27న బిడ్ డాక్యుమెంట్లను అందుబాటులో పెట్టడంతోపాటు, డిసెంబర్ 11వ తేదీ వరకు టెండర్లు కాల్ ఫర్ చేస్తున్నట్లు ప్రకటించింది.

# మన సంస్కృతి, నాగరికత దేశానికి పునాది వంటివి



**అమరావతి:** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయా త్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తు ందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం (జెండా ఎగురవే యడం) కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# ఏపీ సీఎం కీలక నిర్ణయాలు 5.98 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా



**అమరావతి, నవంబర్ 25:**రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు, రైతులకు అండగా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడు తోంది. అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తోంది. అలాగే రాయితీల ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, డ్రోన్లు వంటివి అందిస్తూ టెక్నాలజీ సాయ ంతో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేలా ఆలోచ నలు చేస్తోంది. ఈ క్రమంలోనే క్లస్టర్ల ద్వారా వ్యవసాయ పంట లను ప్రోత్సహించే ప్రణాళికలు రచిస్తోంది.ఉద్యానవన పంటలకు అదనపు విలువను జోడించి.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఏపీ ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చేస్తోంది. క్రాప్ వైజ్ క్లస్టర్ విధానం అమలు చేస్తూ స్థానిక వాతావరణం, మార్కెట్ డిమాండ్‌కు తగినట్లుగా రాష్ట్రంలో 11 ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఉద్యానవన పంటలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు.అందులో భాగంగా రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగు, ఇందుకోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, కల్పిస్తున్న మార్కెటింగ్ సౌకర్యాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా చేయూతనిచ్చే అంశాలపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాయలసీమలో ఉద్యాన పంటల ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ఎలాంటి ప్రణాళికలు అమలు చేయాలనే అంశం మీద మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం పథకమైన పూర్వోదయ పథకం కింద.. రాయలసీమలో హార్టీకల్చర్ పంటల అభివృద్ధిపై చర్చించారు.ఎల్లయ్య.. పుల్లయ్య, పార్వతితో కలిసి ట్రాక్టర్ ఎక్కి పొలానికి చంద్రబాబు.. రైతుల టెక్నాలజీ చూసి షాక్అనంతరం రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్లు ఏర్పాటు చేసి. ఈ క్లస్టర్ల ద్వారా ఆ జిల్లాలో చంద్రబాబు అధికారులను ఆదేశించా రు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని ఆదేశించా రు. రాష్ట్రంలో ఉన్న 5.98 లక్షల మంది హార్టీకల్చర్ రైతులకు లబ్ధి కలిగించేలా ప్రణాళికలు రచించాలంటూ చంద్రబాబు అధికా రులను ఆదేశించారు. సాగు నీటి సౌకర్యాలు, డ్రిప్ ఇరిగేషన్, పంట ఉత్పత్తుల రవాణా, గోడౌన్లు, రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి.. హార్టీకల్చర్ రైతుల ఆదాయం రెట్టింపు చేసేలా అధికార యంత్రా ంగం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే రైతులకు కూడా సీఎం చంద్రబాబు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, అభిరుచులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని. ఏ పంటకు అధిక డిమాండ్ ఉందో అలాంటి పంటలనే సాగు చేయాలని సూచించారు. అలాగే సాగులో టెక్నాలజీ వాడకం పైనా దృష్టి పెట్టాలన్నారు. ఈ దిశగా రైతులకు అవసరమైన అందించాలని చంద్రబాబు అధికారులకు సూచించారు.

# జగన్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులో చంద్రబాబుకు ఊరట




**అమరావతి, నవంబర్ 25:**గత వైఎస్సార్‌సీపీ హయాంలో నమోదైన కేసులో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకు ఊరట లభించింది. అమరావతి అసైన్డ్ భూముల విషయంలో జర్నలిస్ట్ కె బాలగంగాధర్ తిలక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. అమరావతిలో అసైన్డ్ భూముల కొనుగోలులో అక్రమాలపై సీఐడీ నమోదు చేసిన కేసుల్లో తిలక్ ఫిర్యాదుదారు కాదని.. బాధితుడూ కాదని కోర్టు స్పష్టం చేసింది. గత ప్రభుత్వం 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ భూముల కొనుగోళ్లపై సీఐడీలో రెండు కేసులు నమోదు చేసింది. యల్లమాటి ప్రసాద్‌కుమార్, నల్లూరు రవికిరణ్ అనే వ్యక్తుల ఫిర్యాదుల ఆధారంగా ఈ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో చంద్రబాబుతో సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అసైన్డ్ భూముల కొనుగోలు విషయంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపైనే సీఐడీ కేసులు నమోదు చేసింది. తాజాగా చంద్రబాబుపై సీఐడీ అమరావతి అసైన్డ్ భూముల విషయంలో నమోదు చేసిన రెండు కేసులను మూసివేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారని తెలిసిందంటూ.. జర్నలిస్ట్ తిలక్ మరోసారి విజయవాడ ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అమరావతి అసైన్డ్ భూములకు సంబంధించి నమోదు చేసిన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని తాను హైకోర్టులో దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉందన్నారు. ఇలాంటి పరిస్థిత ుల్లో సీఐడీ అధికారులు ఆ కేసులను మూసివేయడానికి పిటిషన్లు దాఖలు చేస్తే, వాటిపై కోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దని తిలక్ తన పిటిషన్‌లో కోరారు. అయితే, ఏసీబీ కోర్టు ఆయన పిటిషన్‌ను కోర్టులో ఈ కేసుల్ని మూసివేయడానికి సీఐడీ క్లోజర్ పిటిషన్లు దాఖలు చేస్తే చంద్రబాబుకు ఊరట దక్కే అవకాశం ఉందంటున్నారు. అలాగే తిలక్ వేసిన పిటిషన్‌ను కోర్టు తిరిగి ఇచ్చేయడంతో రిలీఫ్ దక్కింది.. లేకపోతే మళ్లీ ఈ వ్యవహారం మొదటికి వచ్చేది.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై వరుసగా కేసులు నమోదయ్యాయి. చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్, ఇసుకలో అక్రమాలు, రాజధాని భూముల అంశం, మద్యం వ్యవహారం.. ఇలా సీఐడీ పలు కేసులు పెట్టింది. స్కిల్ కేసులో చంద్రబాబు జైల్లో కూడా ఉన్నారు.. ఆ తర్వాత బెయిల్ వచ్చింది. మరికొన్ని కేసుల్లో కూడా సుప్రీం కోర్టు నుంచి బెయిల్ దక్కింది. అయితే ఆ కేసుల విచారణ ప్రస్తుతం విజయవాడ ఏసీబీ కోర్టులో కొనసాగుతోంది. అయితే కొందరు ఈ కేసుల్ని సీబీఐకి అప్పగించాలంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.. వాటి విచారణ కూడా కొనసాగుతోంది. రాజధాని అసైన్డ్ భూముల కేసు అంశం మళ్లీ చర్చకు వచ్చింది.

# కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే మచ్చ



రాజస్థాన్ : పోలీస్‌కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ' అని, దీనిని దేశం సహించదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం దానిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గడచిన 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం మంగళవారం ఈ కేసు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, కస్టడీ మరణాలను ఎవరూ సమర్థించరని, సమర్థించడానికి కూడా ప్రయత్నించలేరని అన్నారు.ఎందుకు అంత తేలికగా తీసుకుంటున్నారుకస్టడీ మరణాలపై కేంద్రం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని కూడా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. "కేంద్రం ఈ కోర్టును ఎందుకు తేలికగా తీసుకుంటోంది' అని జస్టిస్ విక్రమ్ నాథ్ అడిగారు. దీనితో 'కోర్టును ఎవరూ తేలికగా తీసుకోలేరని' తుషార్ మెహతా అన్నారు. కేంద్రం మూడు వారాల్లోగా కంప్లియెన్స్‌అఫిడవిట్ దాఖలు చేస్తుందని చెప్పారు.'2025లో మొదటి ఎనిమిది నెలల్లో రాజస్థాన్ లో పోలీస్ కస్టడీలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వాటిలో 7 ఘటనలు కేవలం ఉదయ్‌పుర్ డివిజన్‌లోనే జరిగాయి' మీడియాలో కథనాలు వచ్చాయి. దీనితో సుప్రీంకోర్టు సెప్టెంబర్ నెలలో దీనిని సుమోటోగా స్వీకరించింది.వాస్తవానికి 2018లోనే సుప్రీంకోర్టు పోలీసు స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలను తనిఖీ చేయడానికి వీలుగా పోలీసు స్టేషన్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది.ఇక మంగళవారం సుప్రీంకోర్టు మరో కేసు (2020 ఉత్తర్వులు) విషయంలో అమికస్ క్యూరీగా సుప్రీంకోర్టుకు సాయం చేస్తున్న సీనియర్‌న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు కూడా విన్నది. ఈ క్రమంలోనే సీబీఐ, ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సహా అన్ని దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. అమెరికాలో ప్రత్యక్ష ప్రసారంవిచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికాలోని పోలీసు స్టేషన్లలో, జైళ్లలోని జరిగే వాటిని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారని పేర్కొంది. దీనితో 'అమెరికాలో దాదాపు రిసాం స్థాయి సౌకర్యాలు అందిస్తున్న ప్రైవేట్ జైళ్లు కూడా ఉన్నాయని' సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు."కస్టడీలో హింస, మరణాలపై సమోటో రిట్ పిటిషన్‌పై 11 రాష్ట్రాలు మాత్రమే సమ్మతి అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా అఫిడవిట్‌లను దాఖలు చేయలేదు. ఇందులో యూనియన్ ఆఫ్ ఇండియా కూడా ఉంది" అని సర్వోన్నత న్యాయస్థానం తన ఉత్తర్వులో పేర్కొంది. అందుకే ఇంకా అఫిడవిట్లు దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మూడు వారాల సమయం మంజూరు చేస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఒకవేళ గడువులోగా అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, ఆ రాష్ట్రాల, యూటీల హోంశాఖలోని ప్రధాన కార్యదర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# చెన్నై మినహా ఇతర నగరాలకు మెట్రోరైలు సర్వీసులు అవసరమా



చెన్నై: రాజధాని నగరం చెన్నై మినహా రాష్ట్రంలోని ఇతర నగరాలకు మెట్రోరైలు అవసరమా? అని రాష్ట్ర ప్రభుత్వం బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, తనకు సంబంధించినంతవరకూ ఇతర నగరాలలో మెట్రోరైలు సర్వీసులు అనవసరమేనని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరంఅన్నారు. శివగంగ వద్ద సోమవారం జరిగిన ఓ వివాహ వేడుకలకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ బిహార్‌లో నితీష్ కుమార్ ఎంతకాలం ఆ రాష్ట్రానికి సీఎంగా ఉంటారో చెప్పలేమని, కేంద్రంలోని బీజేపీ చేతుల్లోనే ఆ సీఎం భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పారు. ఇండోర్, ఆగ్రా నగరాల్లోని మెట్రోరైలు సేవలు తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయని, అలాంటి పరిస్థితులు తమిళనాట రాకూడదని, కనుకనే తాను చెన్నై మినహా ఇతర నగరాలలో మెట్రోరైలు సర్వీసులు అనవసరమేనని కార్తీ చిదంబరం వివరణ ఇచ్చారు. 5 నెలల వరకు మోదీకి దక్షిణాది వంటకాలే ఇష్టంప్రధాని నరేంద్రమోదీ రాబోవు ఐదు నెలల వరకు కేరళ, తమిళనాడు, అసోం, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి వంటకాలే ఆరగించనున్నారని, తమిళ భాష, తమిళ సంస్కృతి గురించి ప్రతి సభలోనూ ఎలుగెత్తి చాటుతారని కార్తీ చిదంబరం యెద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ఆరుమాసాలే ఉండటంతో మోదీ ఐదు నెలల దాకా దక్షిణభారత ప్రజల సంస్కృతిని గుర్తుకు తెచ్చే దుస్తులనే ధరిస్తారని, తమిళనాడుకు వస్తే అంగవస్త్రం ధరించి తమిళులపై ప్రేమాభిమానాలను చాటుకుంటారని ఛలోక్తి విసిరారు.

# మల్లికార్జున్ ఖర్గేతో డీకే శివకుమార్ కీలక భేటీ



కర్నాటక: ముఖ్యమంత్రి మార్పుపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతున్నది. సీఎం సిద్ధరామయ్య తర్వాత డీకే శివకుమార్ మంగళవారం బెంగళూరులో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సమావేశమయ్యారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఢిల్లీకి బయలుదేరే ముందు ఈ సమావేశం జరిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సమావేశం తర్వాత ఇద్దరూ ఒకే కారులో విమానాశ్రయానికి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తయ్యింది. దాంతో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రమయ్యాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తర్వాత సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగాలని ఒప్పందం చేసుకున్నట్లుగా వార్తలు వచ్చాయి.రాబోయే రెండున్నరేళ్ల పాటు డీకే శివకుమార్ సీఎం పదవి చేపడుతారా? అన్న చర్చలు సాగుతున్నాయి. సోమవారం ఖర్గేతో సమావేశం అనంతరం సిద్ధరామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటుంది. ఏ నిర్ణయం తీసుకున్నా నేను దాన్ని అంగీకరించాలి. శివకుమార్ అలాగే చేయాలి' అని పేర్కొన్నారు. అయితే, శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ పునర్వ్యస్థీకరణకు కొద్ది నెలల కిందట అంగీకారం తెలిపింది. కానీ ప్రభుత్వం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న తర్వాత మార్పు జరుగుతుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయించిందే చెల్లుబాటు అవుతుందన్నారు. అయితే, గతవారం డీకే శివకుమార్ మద్దతు ఇస్తున్న కొందరు ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సమావేశ మయ్యారు. సిద్ధరామయ్య బెంగళూరులో ఖర్గేతో గంటకుపైగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ కోరుకుంటున్నారని.. శివకుమార్‌కు సీఎం పదవిపై నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటు న్నారని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు హైకమాండ్ ఆమోదం తెలిపితే.. సిద్ధరామయ్య తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నట్లు అవుతుంది. దాంతో శివకుమార్ సీఎం అయ్యే అవకాశాలు తగ్గుతాయి. శివకుమార్‌కు మద్దతుగా ఇటీవల మరో ఆరుగురు ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారని, త్వరలోనే మరికొందరు ఎమ్మెల్యేలు అధిష్టాన్ని కలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. శివకుమార్‌ను సీఎంగా నియమించాలనే తమ డిమాండ్‌ను ఎమ్మెల్యేలు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు.

# ఓట్ల తొలగింపు అంశంపై ఎన్నికల అధికారి క్లారిటీ



చెన్నై: ఎలాంటి విచారణ జరపకుండా ఓటరు జాబితా నుండి ఓటర్‌ను తొలగించడం సాధ్యం కాదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 6.16కోట్ల ఓటర్లకు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేసినట్లు వివరించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో, కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో సర్‌కు సంబంధించి సచివాలయంలో సోమవారం ఉదయం ఈసీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అర్చనా పట్నాయక్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నేతలు సర్ ప్రక్రియపై అడిగిన ప్రశ్నలకు ఆమె వివరణ ఇచ్చారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 234 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల ద్వారా సుమారు 50శాతం ఫారాలను స్వీకరించినట్లు తెలిపారు.ఎలాంటి విచారణ లేకుండా ఓటరు జాబితా నుండి ఓటర్లను తొలగించడం సాధ్యం కాదన్నా రు. 68,647 మంది బీఎల్వోలు సహా 2.45 లక్షల మంది సర్ విధుల్లో పాల్గొంటున్నారని, దేశంలో తమిళనాడులో మాత్రమే సర్‌పై ఎక్కువ మంది బీఎల్వోలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. చెన్నైలో 96 శాతానికి పైగా సర్ దరఖాస్తు ఫారాల వినియోగం జరిగిందని, పూర్తిచేసిన ఫారాల స్వీకరణ గడువు పొడిగించే లేదన్నారు.

# కోటి ఉద్యోగాలు కొత్తగా టెక్ హబ్ నితీశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మంగళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశంలో కీలకంగా చర్చ జరిగినట్టు ఆయన చెప్పారు.డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయారీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎస్ తెలిపారు. న్యూఏజ్ ఎకానమీ కింద రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ వర్క్‌ప్లేస్‌గా బీహార్‌ను అభివృద్ధి చేయనున్నామని, ఈ లక్ష్య సాధనకు డెడికేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్టార్టప్ డొమైన్‌లో రాష్ట్రంలోని ప్రతిభావంతులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఒక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఐ డొమైన్‌లో కూడా బీహార్‌ను లీడింగ్ స్టేట్‌గా తీర్చిదిద్దనున్నామని, ఇందుకు అవసరమైన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎస్ తెలిపారు.సోనెపూర్, సీతామర్హితో సహా 12 సిటీల్లో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను ప్రారంభించేం దుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మూతపడిన 9 చక్కెర మిల్లులను పునరుద్ధరించాలని, 25 కొత్త మిల్లలను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని సెక్రటరీ వివరించారు.

# మంత్రి సంచలన కామెంట్స్ బీజేపీకి 'సి' టీం టీవీకే పార్టీ



చెన్నై: డీఎంకేని చిత్తుగా ఓడిస్తానని, ఆ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తానని టీవీకే నేత విజయ్ చేస్తున్న ప్రగల్భాలను గమనించి అందరూ నవ్వుకుంటున్నారని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి రఘుపతి విమర్శించారు. పుదుకోటలో సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీవీకే(టాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని 75 యేళ్లుగా సుస్థిరమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న డీఎంకేని పత్తా లేకుండా చేస్తామని బెదిరించిన రాజకీయ దిగ్గజాలంతా పత్తాలేకుండా పోయారనే విషయం విజయ్‌కి తెలియడం లేదన్నారు.డీఎంకేతో తలపడితే టీవీకే చిత్తుగా ఓడిపోతుందన్నారు. ప్రచార సభలలో చిన్న తొక్కిసలాట జరిగితే విజయ్‌లా పారిపోయే నేతలెవరూ డీఎంకేలో లేరన్నారు. అటు అన్నాడీఎంకేని, ఇటు బీజేపీని విమర్శించని టీవీకే బీజేపీకి సీ-టీమ్‌లాగే వ్యవహరిస్తోందన్నారు.?

# కన్‌ఫ్యూజన్‌కు ఫుల్ స్టాప్ పెట్టేలా ఏదో ఒక నిర్ణయం తీసుకోండి



కర్ణాటక : కాంగ్రెస్‌లో నవంబర్ సంక్షోభం ఇంకా కొలిక్కి రావడం లేదు. ముఖ్యమంత్రి మార్పు జరుగుతుందని ఎడతెగకుండా వస్తోన్న ఊహాగానాలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి స్పందించారు. ఈ అయోమయానికి తెరదించేలా కాంగ్రెస్ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. ముఖ్య మంత్రి మార్పు విషయంలో అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. శాసనసభ్యులకు పార్టీ అగ్రనాయకత్వాన్ని కలిసే స్వేచ్ఛ, వారి అభిప్రాయాలు చెప్పే హక్కు ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎం శివకుమార్?కు మద్దతుగా పలువురు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లారనే ప్రశ్నించగా ఈ మేరకు సమాధానం ఇచ్చారు.దిల్లీకి డీకే ఎమ్మెల్యేల బృందంగతవారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు మద్దతుగా కొందరు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లగా సోమవారం మరికొందరు ఎమ్మెల్యేలు ఇదే బాటపట్టారు. వీరంతా అధిష్ఠానంతో చర్చించగా, ఇంకా మరికొందరు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లనున్నట్లు చెబుతున్నారు. అయితే, బెంగళూరుకు వచ్చిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో డీకే శివకుమార్? భేటీ కాలేదు. దీనిపై ప్రశ్నించగా, భేటీ కాకపోవడానికి ప్రత్యేక కారణాలేవీ లేవని, పదేపదే ఆయన్ను ఇబ్బంది పెట్టడం సరికాదని చెప్పారు. ఆ తర్వాత దిల్లీకి వెళ్తున్న ఖర్గేను విమానాశ్రయానికి వెళ్లి సాగనంపారు. ఆయన దిల్లీ వెళ్లాక నేరుగా మాట్లాడతానని డీకే స్పష్టం చేశారు.కాగా, కర్ణాటక కాంగ్రెస్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి ఒకట్రెండు రోజుల్లో తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన ముగించుకుని మంగళవారం దిల్లీకి చేరుకోనున్నారు. దీంతో ఆయన సమక్షంలోనే రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు రంగం సిద్ధమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గత నాలుగు రోజులుగా బెంగళూరులోనే ఉండి, రాష్ట్ర రాజకీయాలపై సమీక్షించారు. మంగళవారం దిల్లీకి చేరుకుని పార్టీ అగ్రనేతలతో ఆయన భేటీ కానున్నట్లు తెలిసింది. మరోవైపు పార్టీ కార్యఈ ఊహాగానాలపై సిద్ధరామయ్య మరోసారి స్పందించారు. ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా త్వరలో నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన నాటి నుంచి రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి.ఈ క్రమంలో ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య, పూర్తికాలం సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారని డీకే ప్రకటించి వివాదానికి తెరదించినట్లే కనిపించారు. కానీ డీకే మరోవైపు సీఎం పదవిపై పరోక్షంగా ఆశను వ్యక్తంచేస్తున్నారు. దాంతో ఆయన మద్దతుదారులు డీకేకు సీఎం పదవి కట్టబెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వారిని కట్టడిచేసేందుకు డీకే నిరాకరిస్తున్నారు. ఈ క్రమంలో కన్ఫ్యూజన్‌కు త్వరలో తెరదించాలని సిద్ధరామయ్య హైకమాండ్‌ను కోరారు.నిర్వాహక కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వయనాడ్‌కు వెళ్తూ మధ్యలో బెంగళూరులో పార్టీ నేతలతో చర్చించనున్నారు. వీరి నుంచి సమాచారాన్ని సేకరించిన తర్వాత రాహుల్ గాంధీ ఓ నిర్ణయానికి రావొచ్చని భావిస్తున్నారు. అంతకుముందు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలపై కొత్త చర్చకు తెరతీసేలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తే, ఐదేళ్లు సీఎంగా తానే కొనసాగుతానని చెప్పారు. సీఎం మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. దానిని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంగీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు కర్ణాటక రాజకీయాల్లో మరికొన్ని రోజుల్లో కీలక పరిణామాలు జరగనున్నాయని విపక్ష నేతలు జోస్యం చెప్తున్నారు. "కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా తీవ్ర గందరగోళంలో ఉంది. మరికొన్ని నెలల్లో అనూహ్య పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీయవచ్చు" అని కేంద్ర మంత్రి, జేడీ (ఎస్) అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? ఘన విజయం సాధించింది. అయితే, కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ జరుగుతుందని ప్రచారం సాగుతోంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు కాస్త ముగియడంతో కర్ణాటక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఐదేళ్లూ సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారని ఒకవైపు డిప్యూటీ సీఎం డీకే చెబుతున్నా, మరోవైపు సీఎం పదవిపై ఆశను పరోక్షంగా వ్యక్తంచేస్తున్నారు.

# భారత పర్యటన రద్దు చేసుకున్న ఆ దేశ ప్రధాని



ఇజ్రాయెల్ : ప్రధాని బెంజిమన్ నెతన్యాహు భారత పర్యటన మరోసారి రద్దైంది. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన బాంబు పేలుళ్ల ఘటనే దీనికి కారణమని తెలుస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఆయన పర్యటన రద్దైనట్టు సమాచారం. ఇలా ఈ ఏడాదిలో మూడోసారి తన భారత పర్యటనను రద్దు చేసుకున్నారాయన.నెతన్యాహు.. చివరిసారిగా 2018లో భారత్‌కు విచ్చేశారు. ఆ తర్వాత ఈ ఏడాది పర్యటించాలనుకోగా.. పలు కారణాలతో రద్దవుతూనే ఉంది. సెప్టెంబర్ 9వ తేదీనే ఆయన ఇండియాకు రావాల్సి ఉంది. అయితే.. అక్కడ బిజీ షెడ్యూల్ ఉండటంతో రాలేకపోయారు. తాజాగా డిసెంబర్ నెలలో ప్రధాని మోదీతో సమావేశం కావాల్సి ఉండగా.. ఢిల్లీలో భద్రతా కారణాల దృష్ట్యా మరోసారి రద్దైంది. ఇక ఈ ఏడాది ఆయన.. భారత్‌లో పర్యటించే అవకాశాలు సన్నగిల్లాయి. 2026లో ఆ దిశగా ప్రణాళికలు సాగుతున్నాయి. కానీ, దీనిపై ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.భారత ప్రధాని మోదీ.. 2017లో ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2018 జనవరిలో నెతన్యాహు భారత్‌ను సందర్శించారు. దీంతో ఇరు దేశాల ప్రధానుల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి.

# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్దం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్ధితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్దతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్దం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం–2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది.



ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో–46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్దతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే–2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే–2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఋజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి.

# రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా..

**పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు**

**పలుచోట్ల తప్పుల తడకగా సాగిందంటూ నిరసనలు**

**హైదరాబాద్,నవంబర్25:** పంచాయితీ ఎన్నికలుకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు. కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో–46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం–2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఎస్‌ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుం టోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించా లని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్ ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ పక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి.



# ఢాకాకు హసీనా అప్పగింత



**• భారత నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి**

**ఢాకా,నవంబర్25:** తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను తమకు అప్పగించాలని కోరుతు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ పంపింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రపంచదేశాలు కూడా దీనిపై ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ విదేశాంగ శాఖ సలహాదారు తౌహిద్ హుస్సేన్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. హసీనా పదవీకాలంలో అనేక మంది రాజకీయ కార్యకర్తలు, విమర్శకులు అదృశ్యమయ్యారనే కేసులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు అమలులో భాగంగా భారత్‌కు బంగ్లాదేశ్ ఈ లేఖ పంపినట్లు హుస్సేన్ తెలిపారు. తీర్పు వివరాలు ఉన్న లేఖను కూడా భారత్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. అసదుజ్జమాన్‌ను కూడా మరణ శిక్ష విధించినయ విషయాన్ని కూడా భారత్‌కు తెలిపామన్నారు.. 'ఈ ఇద్దర్నీ ఆలస్యం చేయకుండా బంగ్లాదేశ్ అధికారులకు అప్పగించాలని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# సింగర్ జుబీన్ గార్గ్‌ది ముమ్మాటికీ హత్యే



**అసెంబ్లీలో అసోం సిఎం బిస్వశర్మ వ్యాఖ్య**

**గౌహతి,నవంబర్25:** ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ మరణంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ చనిపోలేదని.. అతడిని హత్య చేశారంటూ అసెంబ్లీ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా ఆయన మీడియా ముందు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ సారి శాసన సభ వేదికగా జుబీన్ మరణంపై సీఎం హిమంత ఈ సంచలన కామెంట్స్ చేయడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంగళవారం అస్సాం అసెంబ్లీలో గార్గ్ మరణం గురించి చర్చించడానికి ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంగా సీఎం హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. జుబీన్ గార్గ్ ది ప్రమాదం కాదని, ఆయన్ను చంపేశారని ఆరోపించారు. మరోవైపు గార్గ్ మరణంపై దర్యాప్తు చేస్తున్న ఏకసభ్య కమిషన్ వాంగ్మూలాలు నమోదు చేయడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి గడువును డిసెంబర్ 12 వరకు పొడిగించింది. గౌహతి హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ సౌమిత్ర సైకియా నేతృత్వంలోని కమిషన్ నవంబర్ 3 నుంచి విచారణను ప్రారంభించింది. దీనికి సంబంధించిన నివేదికను సమర్పించే గడువు నవంబర్ 21తో ముగిసింది. దీంతో గడువును డిసెంబర్ 12 వరకు పొడిగిస్తూ ఏకసభ్య కమిషన్ సోమవారం నిర్ణయం తీసుకుంది. గార్గ్ మరణంపై అసలు విషయాలు తెలుసుకునేందుకు అస్సాం ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

# ఓటమి లాంఛనమే..



**చేతులెత్తేసిన టీమిండియా**

**రెండో ఇన్నింగ్స్ లోనూ అదే తడబాటు**

**27 పరుగులకే 2 వికెట్లు సమర్పణ**

**భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యం**

**260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్**

**522 పరుగుల వెనుకంజలో టీమిండియా**

**విజయానికి 8 వికెట్ల దూరంలో సౌతాఫ్రికా**

సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో టీమిండియా చేతులెత్తేసింది. 549 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) దారుణంగా విఫలమయ్యారు. నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్(2 బ్యాటింగ్) బ్యాటింగ్‌కు రాగా.. సాయి సుదర్శన్(2 నాటౌట్)మరో వికెట్ పడకుండా ఆటను ముగించాడు. ప్రస్తుతం భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకోవాలంటే ఆఖరి రోజైన బుధవారం మొత్తం బ్యాటింగ్ చేయాలి. లేదంటే టీమిండియా ఘోర పరాజయం తప్పదు. సౌతాఫ్రికా విజయానికి 8 వికెట్లు కావాలి. ప్రస్తుతం సౌతాఫ్రికా బౌలర్లు ఉన్న ఫామ్ నేపథ్యంలో భారత ఓటమి పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది. ఇప్పటికే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్నర్లకు అడ్వాంటేజ్‌గా మారింది. ఆఖరి రోజు పిచ్ స్పిన్నర్లకు మరింత అనుకూలంగా మారనుంది.అంతకుముందు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా 78.3 ఓవర్లలో 260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 పరుగులు కలుపుకొని మొత్తం 548 పరుగుల ఆధిక్యం సాధించింది. సఫారీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(180 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 94) తృటిలో సెంచరీ చేజార్చుకోగా.. టోనీ డీ జోర్జీ(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా ఒక్కడే(4/62) నాలుగు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్(1/67) ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోవాలంటే ఈ రోజు మిగిలిన 20 ఓవర్లతో పాటు ఆఖరి రోజు పూర్తిగా బ్యాటింగ్ చేయాలి. లేదంటే ఘోర పరాజయాన్ని భారత్ మూటగట్టుకుంటుంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది. ఈ క్రమంలోనే భారత జట్టుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 549 పరుగుల భారీ లక్ష్యాన్ని చూసి ఈ మ్యాచ్ గెలిచినట్టేనని నిట్టూరుస్తున్నారు. టెస్ట్‌ల్లో టీమిండియా మరో ఘోర పరాజయం తప్పేలా లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సిరీస్‌లో టీమిండియా టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు దారుణంగా విఫలమైంది. సీనియర్ ఆటగాళ్లు కూడా పరుగులు చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కేఎల్ రాహుల్ అత్యధిక స్కోరు కేవలం 39 పరుగులు కాగా, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా ఇద్దరి అత్యధిక స్కోరు కూడా 27 పరుగులే. ధ్రువ్ జురెల్ అయితే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా 20 పరుగుల మార్కును దాటలేకపోయాడు. అయితే ఈ సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ వాషింగ్టన్ సుందర్. మూడు ఇన్నింగ్స్‌లలో కలిపి 108 పరుగులు (అత్యధికం 48) చేశాడు. సుందర్ ఒక్కడే 100 పరుగుల మార్కు ను దాటగా, మిగతా స్టార్ బ్యాట్స్‌మెన్‌లు ఎవరూ వంద పరుగు లు కూడా చేయలేకపోయారు.భారత బ్యాట్స్‌మెన్‌లకు సెంచరీ సాధించడం ఈ సిరీస్‌లో ఒక కలగా మారింది. టీమిండియాకు ఇప్పుడు గౌహతి టెస్టులో నాలుగో, ఆఖరి ఇన్నింగ్స్‌లో మాత్రమే బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చివరి ఇన్నింగ్స్‌లో కూడా ఏ ఒక్క భారత బ్యాట్స్‌మెన్ సెంచరీ చేయలేకపోతే, అది ఒక చెత్త రికార్డుగా నమోదవుతుంది. గత 30 సంవత్సరాలలో భారత గడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌లలో, టీమిండియా తరఫున కనీసం ఒక్క సెంచరీ కూడా నమోదు కాని సందర్భం మొదటిసారి అవుతుంది. ఈ రికార్డును తప్పిం చుకోవాలంటే ఆఖరి ఇన్నింగ్స్‌లో కనీసం ఒక బ్యాట్స్‌మెన్ అయి నా సెంచరీ చేయాల్సి ఉంటుంది.సంక్షిప్త స్కోర్లు..సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 489 ఆలౌట్ భారత్ తొలి ఇన్నింగ్స్ 201 ఆలౌట్ సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 260/5

# స్మృతి మంధాన పెళ్లి వాయిదాపై రూమర్స్



స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల వివాహంలో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వీరి పెళ్లి వాయిదాపై అనేక రూమర్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ముందుగా అనుకున్నట్లు నవంబర్ 23న వీరి పెళ్లి మహారాష్ట్రలోకి సాంగ్లీలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రీవెడ్డింగ్ షూట్ లో స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ఫుల్ జోష్ గా డ్యాన్స్ లు చేశారు. ఒకరి మెడలో మరోకరు పూల మాలలు కూడా వేసుకున్నారు. మరికొన్ని గంటల్లో పెళ్లి వేడుక జరుగనుంది. ఇంతలో స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు స్మృతి మంధాన కుటుంబ సభ్యులు ప్రకటించారు. మరుసటి రోజు పలాష్ ముచ్చల్ అస్వస్థతకు గురయ్యి వెంటనే కోలుకున్నాడు. ఆ తర్వాత స్మృతి మంధాన తన ఇన్ స్టాలోని వెడ్డింగ్, నిశ్చితార్థంకు సంబంధించిన అన్నిఫోటోలు, వీడియోలను డిలీట్ చేసింది. ఈ క్రమంలో అసలు వీరి మధ్య ఏంజరుగుతుందో అని నెట్టింట అనేక రూమర్స్ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. స్మృతి మంధాన ను.. పలాష్ చీటింగ్ కూడా చేశాడని వార్తలు తెరమీదకు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలాశ్ ముచ్చల్ సోదరి, సింగర్ పలాక్ ముచ్చల్ తన ఇన్ స్టా వేదికగా వివరణ ఇచ్చారు.స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ మంధాన అనారోగ్యానికి గురవడంతో ప్రస్తుతానికి స్మృతి, పలాశ్ ల వివాహం నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం రెండు కుటుంబాలుకూడా ఒత్తిడిలో ఉన్నాయని.. ఈ సున్నితమైన పరిస్థితిలో ఇరు కుటుంబాల గోప్యతను గౌరవించాలంటూ, తొందరలోనే అన్ని సమస్యలు పరిష్కరం అవుతాయని ఇన్ స్టాలో పోస్టు పెట్టారు. మరోవైపు వీరి పెళ్లిపై ప్రస్తుతం బిగ్ సస్పెన్స్ నెలకొంది. మొత్తంగా స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల ఎపిసోడ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ గా మారింది.

# జాసన్ రాయ్ సత్తా చాటాడు



ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే తక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అడ్డంగా వైదోలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారధ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది.

# రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ ఆడాలి

**• సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్**

ఇండియా సీనియర్ స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చ జరుగుతోంది. 2027 వన్డే వరల్డ్‌కప్ నాటికి వీరిద్దరూ జట్టులో ఉంటారా లేక మేనేజ్‌మెంట్ తప్పిస్తుందా అనే సందేహాలు అందరిలోనూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రోహిత్, కోహ్లీ ఇద్దరూ 2027 వరల్డ్ కప్ ఆడాలని, వారి అవసరం టీమ్‌ఇండియాకు చాలా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు సచిన్, ధోనీ పేర్లను ప్రస్తావించారు. రోహిత్, కోహ్లీకు ఉన్న అనుభ వం, మానసిక దృఢత్వం వెలకట్టలేనివని జాంటీ అన్నారు. “వరల్డ్‌కప్ లాంటి మెగా టోర్నీల్లో కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు, ఒత్తిడిని తట్టుకునే మానసి క శక్తి కావాలి. అది వీరిద్దరి దగ్గర పుష్కలంగా ఉంది. అందుకే 2027 వరల్డ్ కప్‌లో వీరు ఆడాలని నేను కోరుకుంటున్నాను” అని రోడ్స్ చెప్పుకొచ్చారు. యువ ఆటగాళ్లు ఎంతమంది ఉన్నా, ఇటువంటి భారీ ఈవెం ట్లలో సీనియర్ల పాత్రే కీలకమని ఆయన విశ్లేషిం చారు.రిటైర్మెంట్ ఎప్పుడు తీసుకోవాలి అనే ప్రశ్నపై స్పందిస్తూ రోడ్స్ ఆసక్తికరమైన ఉదాహరణలు ఇచ్చారు. “గతంలో సచిన్ తెందూల్కర్, ఎంఎస్ ధోనీ విషయంలోనూ ఇలాంటి ప్రశ్నలే వచ్చాయి. ఎప్పుడు రిటైర్ అవ్వాలి ఎప్పుడు ఆడాలి అనేది పూర్తిగా వాళ్ల ఇష్టం. వాళ్లు పరుగులు చేస్తున్నంత కాలం, ఫిట్‌గా ఉన్నంత కాలం వాళ్లను జట్టులో సెలెక్ట్ చేయాల్సిందే. అనుభవం అనేది మార్కెట్లో దొరికే వస్తువు కాదు” అని రోడ్స్ గట్టిగా సమాధానం ఇచ్చారు. రోహిత్, కోహ్లీ ఇంకా పరుగులు సాధిస్తున్నారని, వారిని పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.ఇక రోహిత్, కోహ్లీ కెరీర్ విషయానికి వస్తే, 2025 మే నెలలో వీరిద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ప్రతిష్టాత్మక ‘ఆండర్సన్ తెందూల్కర్ ట్రోఫీ 2025’కి ముందే వీరు సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో మాత్రమే దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వన్డేలపైనే పూర్తిగా దృష్టి సారించి, 2027 వరల్డ్ కప్ ఆడాలనే కసి వీరిలో కనిపిస్తోంది.మరోవైపు, టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించింది. రోహిత్ ఇప్పుడు ఒక బ్యాటర్‌గా మాత్రమే జట్టులో



కొనసాగుతున్నారు. కెప్టెన్సీ భారం లేకపోవడంతో రోహిత్ మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తాడని, ఇది 2027 వరల్డ్ కప్ మిషన్‌కు ప్లస్ అవుతుందని విశ్లేషకు లు భావిస్తున్నారు. మొత్తానికి జాంటీ రోడ్స్ వ్యాఖ్యలు రోహిత్, కోహ్లీ అభిమానుల్లో కొత్త జోష్ నింపాయి. మరి విరాట్, రోహిత్ ఫ్యూచర్‌పై మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# నిఖిల్ చౌదరి అద్భుతమైన సెంచరీ



ఏ దేశంలోనైనా పలువురు క్రికెటర్లు.. ఆ దేశ క్రికెట్ బోర్డు తమకు ఛాన్స్‌లు ఇవ్వకపోతే.. విదేశీ జట్ల తరపున బరిలోకి దిగుతుంటారు. మన భారత ఆటగాళ్లు అయితే కోకొల్లలు. గతంలో టీమిండియా దిగ్గజ ఆటగాళ్లు పలువురు విదేశీ టోర్నమెంట్లలో తమ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా డొమెస్టిక్ క్రికెట్ టోర్నీలలో చాలామంది భారత ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. ఆ కోవకు చెందిన ఓ ప్లేయర్ గురించి ఇప్పుడు మాట్లాడుకుందామా.. అనుకోకుండా విదేశాలకు వెళ్లిన అతడు అక్కడే చిక్కుకుని స్థిరపడిపోయాడు. మరి అతడెవరో కాదు.. నిఖిల్ చౌదరి. 2016-17 మధ్య పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్.. ఇప్పుడు ఆస్ట్రేలియాలో డొమెస్టిక్ టోర్నమెంట్లు ఆడుతున్నాడు. అక్కడ అతడు అటు బంతితో.. ఇటు బ్యాట్‌తో ప్రత్యర్థులను ఊచకోత కోశాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా డొమెస్టిక్ టోర్నమెంట్ షెఫ్ఫీల్డ్ షీల్డ్ ట్రోఫీ 2025-26 జరుగుతోంది. ఈ టోర్నీ 13వ మ్యాచ్‌లో న్యూసౌత్ వేల్స్, టాస్మానియా జట్లు తలపడుతున్నాయి. ఇందులో టాస్మానియా జట్టు తరపున బరిలోకి దిగిన నిఖిల్ చౌదరి అద్భుతమైన సెంచరీ సాధించడమే కాకుండా.. మొత్తంగా 163(9 ఫోర్లు, 5 సిక్సర్లు) పరుగుల భారీ స్కోర్ సాధించి.. ఆ టోర్నీలో సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. నిఖిల్ విధ్వంసంతో టాస్మానియా జట్టు 8 వికెట్ల నష్టానికి 623 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ జట్టులో టిమ్ వార్డ్(119), జెవెల్(102) రాణించారు. అటు బ్యాట్‌తోనే కాదు.. ఇటు బంతితోనూ అదరగొట్టాడు నిఖిల్ చౌదరీ. ఇక్కడ ఆసక్తికర విషయమేమిటంటే.. కోవిడ్ సమయంలో టూరిస్ట్ విసా మీద ఆస్ట్రేలియా వెళ్లిన నిఖిల్ చౌదరీ.. తిరిగి రాలేక అక్కడే చిక్కుకుపోయాడు.

# పంత్‌పై రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు

టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్‌పై మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు గుప్పించాడు. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో ఆటగాళ్ల కన్నా ముందే రిషభ్ పంత్ చేతులెత్తేసాడని తెలిపాడు. నాలుగో రోజు సౌతాఫ్రికా బ్యాటింగ్‌ను ఉద్దేశించి అశ్విన్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు.’రెండో ఇన్నింగ్స్‌లో పుంజుకుంటామనే ఆశ నాకు ఉంది. కానీ మైదానంలో ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్ తీవ్ర బాధకు గురి చేస్తోంది.’అని గుండె పగిలే ఎమోజీతో కెప్టెన్ రిషభ్ పంత్ ఫొటో పెట్టాడు. ముందుండి నడిపించాల్సిన కెప్టెన్ రిషభ్ పంతే భుజాలు దిగేసాడనే విషయాన్ని అశ్విన్ తెలియజేశాడు.ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి ముంగిట నిలిచింది. 549 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) దారుణంగా విఫలమయ్యారు. నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్(2 బ్యాటింగ్) బ్యాటింగ్‌కు రాగా.. సాయి సుదర్శన్(2 నాటౌట్)మరో వికెట్ పడకుండా ఆటను ముగించాడు. ప్రస్తుతం భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకోవాలంటే ఆఖరి రోజైన బుధవారం మొత్తం బ్యాటింగ్ చేయాలి. లేదంటే టీమిండియా ఘోర పరాజయం తప్పదు. సౌతాఫ్రికా విజయానికి 8 వికెట్లు కావాలి. ప్రస్తుతం సౌతాఫ్రికా బౌలర్లు ఉన్న ఫామ్ నేపథ్యంలో భారత ఓటమి పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది. ఇప్పటికే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్నర్లకు అడ్వాంటేజ్‌గా మారింది.

బుధవారం, నవంబర్ 26, 2025
చర్చ
తెలుగు దిన పత్రిక
12

# ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్



హీరోయిన్ కీర్తి సురేష్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. మలయాళీ సినిమాతో తెరంగేట్రం చేసినప్పటికీ.. తెలుగులోనే అత్యధిక చిత్రాల్లో నటించింది. తెలుగులో నేను శైలజ సినిమాతో అడుగుపెట్టిన ఆమె.. మహానటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. కానీ ఈ సినిమా తర్వాత తనకు ఆరు నెలలు ఏ అవకాశం రాలేదని తెలిపింది కీర్తి. మహానటి సినిమాలో సావిత్రి పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఆమె యాక్టింగ్, లుక్స్ చూసి అడియన్స్ ఫిదా అయ్యారు. ఈ మూవీ హిట్ తర్వాత కీర్తి పేరు ఇండస్ట్రీలో మారుమోగింది. దీంతో ఆమెకు వరుస అవకాశాలు వస్తాయని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఆమె అవకాశాల కోసం ఎదురుచూసిందట.కలెక్షన్స్.. ఆరేళ్లుగా సంచలనం.. ఓటీటీలో దుమ్మురేపుతున్న క్రైమ్ థ్రిల్లర్..ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కీర్తి మాట్లాడుతూ.. 'మహానటి' సినిమాలో సావిత్రి పాత్ర చాలా పవర్ ఫుల్. ఈ సినిమా తర్వాత మరో సినిమాలో తనను అడియన్స్ అంగీకరిస్తారో లేదో అని దర్శకులు భయపడ్డారని.. దీంతో తనకు ఆఫర్స్ రాలేదని తెలిపింది. కొంతమంది మాత్రం తనను సీరియస్ పాత్రలకు మాత్రమే ఎంపిక చేశారని తెలిపింది. దీంతో కమర్షియల్ సినిమాలు తీసేవారు తన దగ్గరకు రాలేదని తెలిపింది. ఈ సినిమాతో స్టార్ డమ్ వచ్చినప్పటికీ ఆఫర్స్ కోసం ఆరు నెలలు ఎదురుచూసినట్లు తెలిపింది. ఆ సమయంలో తాను చాలా మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలిపింది.ఇటీవలే తన స్నేహితుడు ఆంటోనిని పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. పెళ్లి తర్వాత కూడా ఇండస్ట్రీలో బిజీగా ఉంటుంది. ప్రస్తుతం ఆమె నటించిన 'రివాల్వర్ రీటా' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం ఆమె మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది.

# మొత్తం ప్రేమకు నీవే అర్హుడివి రామ్‌ను పొగడ్తలతో ముంచేసిన బ్యూటిఫుల్ హీరోయిన్





తెలుగు సినిమా ప్రపంచంలో రొమాన్స్, రూమర్స్ కొత్తేం కాదు. ఒక హీరోయిన్ తన కో-స్టార్‌ను అమితంగా ప్రశంసిస్తూ మాట్లాడినప్పుడు అది వైరల్ అవ్వడం సహజమే. ఇటీవల 'ఆంధ్రా కింగ్ తాలూక' సినిమా ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో ఒక యంగ్ హీరోయిన్ స్టేజ్ మీదకు వచ్చి, రామ్ పోతినేని గురించి మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంది. ఆమె పొగడ్తలతో రామ్ ముఖం తడుముకుంటూ, నవ్వుతూ కనిపించాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్? అయింది. ఫ్యాన్స్ 'లవ్ ఈజ్ ఇన్ ది ఎయిర్' అంటూ కామెంట్స్ పెట్టుతున్నారు. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆమె రామ్? గురించి ఏం మాట్లాడింది?ఇటీవల విశాఖపట్నం %=ఖ% బీచ్‌లో 'ఆంధ్రా కింగ్ తాలూక' మ్యూజికల్ కాన్సర్ట్‌లో జరిగింది. డైరెక్టర్ మహేష్ బాబు పచిగొళ్ళా డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో రామ్ పోతినేని సాగర్ పాత్రలో నటిస్తున్నాడు. సాగర్ అనేది సూపర్‌స్టార్ 'ఆంధ్రా కింగ్' సూర్య (ఉపేంద్ర) డై-హార్డ్ ఫ్యాన్. సినిమాలే అతని ప్రపంచం. షోలు ఆలస్యమైతే చాలు థియేటర్ అద్దాలు పగలగొడతాడు, హీరోను డిఫెండ్ చేయడానికి గొడవలు చేస్తాడు.ఫస్ట్ డే టికెట్ల కోసం పోరాడతాడు. ఈ సినిమా నవంబర్ 27న విడుదలకానుంది. అయితే తాజాగా జరిగిన ఈవెంట్?లో హీరోయిన్? భాగ్యశ్రీ భోర్సే హీరో రామ్? గురించి మాట్లాడిన మాటలు రూమర్స్?కి దారితీశాయి. వీరిద్దరూ ఇంతకుముందు ఎంగేజ్‌మెంట్ రూమర్స్‌తో కూడా ట్రెండ్ అయ్యారు, కానీ ఎవరూ అధికారికంగా ధృవీకరించలేదు.ఈవెంట్‌లో హీరోయిన్ భాగ్యశ్రీ భోర్సే స్టేజ్ మీదకు వచ్చి, రామ్ పోతినేని గురించి మాట్లాడుతూ 'ఫ్యాన్స్‌ను ఎంతో ప్రేమిస్తూ వారి కోసం సినిమా తీసే ఒక్క మనిషి ఎవరు? ఫ్యాన్స్ కోసం అన్నీ చేయడానికి సిద్ధంగా ఉండే ఒక్కరు ఎవరు? అది ఒక్కరే.. ఏమంటారు? కింగ్ ఆఫ్ హార్ట్స్ అంటారు. మీరు రామ్ అని పిలుస్తారు' అంటూ మొదలుపెట్టింది. రామ్ ఆమె మాటలు వింటూ సర్ప్రైజ్ అయ్యి, ముఖం తడుముకున్నాడు.'ఈరోజు అన్నీ అతని గురించే. మనం లేదా ఇతరుల గురించి కాదు. రామ్ పోతినేని గురించి మాత్రమే. ఇక్కడ ఉన్న మొత్తం ప్రేమకు నీవే అర్హుడివి. థ్యాంక్ యూ రామ్, నువ్వు బెస్ట్. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ అని లెక్కలేకుండా, టాప్ పొజిషన్‌లో ఉన్నా లేదా మనతో ఉన్నా, నువ్వు మాకు ఎప్పటికీ టాప్. వీ లవ్ యూ' అంటూ చెప్పుకొచ్చిందిఈ వీడియో వచ్చిన వెంటనే ఫ్యాన్స్ రియాక్షన్ రకరకాలుగా ఉంది. 'రీల్ లైఫ్‌లో మంచి పెయిర్, రియల్ లైఫ్‌లో కూడా!' అంటూ ఒకరు కామెంట్ చేస్తే, మరొకరు 'ఆమె అతని పేరు అన్ని సార్లు చెప్పింది చూస్తే లవ్ ఈజ్ ఇన్ ది ఎయిర్ అనిపిస్తుంది. రూమర్స్ ట్రూ!' అంటూ మరొకరు కామెంట్ చేశారు. 'వైఫ్ హస్బెండ్‌ను డిఫెండ్ చేస్తోంది' అంటూ జోక్స్ కూడా వేస్తున్నారు. కొందరైతే 'భాగి పోతినేని' అంటూ షిప్పింగ్ ట్రెండ్ కూడా స్టార్ట్ చేశారు. ఈ రూమర్స్? ఎంతవరకు నిజమో తెలియాలంటే ఎవరో ఒకరు అధికారికంగా ప్రకటించేవరకు వేచిచూడాల్సిందే!

# చీరలో నవ్వులతో మాయ ఎంత అందమో



అందాల చిన్నది హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఎప్పుడూ తన క్యూట్ నెస్‌తో నెట్టింట సందడి చేసే ఈ ముద్దుగుమ్మ తాజాగా చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ ఒకసారి చూసెయ్యండి.టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానుల మనసు దోచుకుంటుంది. బాలీవుడ్ వెండితెరపైకి చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసి, తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానుల మనసు దోచుకుంటుంది. బాలీవుడ్ వెండితెరపైకి చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసి, తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.తర్వాత దేశ ముదురు మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీతోనే తన క్యూట్‌నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు చాలా అవకాశాలు వచ్చాయి. స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేసి, అందరినీ ఆకట్టుకుంది.తర్వాత దేశ ముదురు మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీతోనే తన క్యూట్‌నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు చాలా అవకాశాలు వచ్చాయి. స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేసి, అందరినీ ఆకట్టుకుంది. తర్వాత కోలీవుడ్, బాలీవుడ్ చెక్కేసి, అక్కడ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది.ఇక ఈ మధ్య ఈ అమ్మడు గురించి నెట్టింట ఎక్కువగా వినిపిస్తుంది. ఈ బ్యూటీ కెరీర్ పీక్స్ స్టేజ్‌లో ఉండగానే తన చిరకాల స్నేహితుడు సోహైల్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.తర్వాత కోలీవుడ్, బాలీవుడ్ చెక్కేసి, అక్కడ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది.ఇక ఈ మధ్య ఈ అమ్మడు గురించి నెట్టింట ఎక్కువగా వినిపిస్తుంది. ఈ బ్యూటీ కెరీర్ పీక్స్ స్టేజ్‌లో ఉండగానే తన చిరకాల స్నేహితుడు సోహైల్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నట్లు అనేక వార్తలు వస్తున్నాయి. దానికి తగ్గట్టు ఈ బ్యూటీ కూడా తన ఇన్ స్టా నుంచి వివాహ ఫొటోలు డిలీట్ చేయడం, ఈ వార్తలకు ఆజ్యం పోసినట్లు అయ్యింది. అలాగే, ఈ మధ్య ఎక్కువగా సింగిల్‌గా కనిపిస్తుంది.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నట్లు అనేక వార్తలు వస్తున్నాయి. దానికి తగ్గట్టు ఈ బ్యూటీ కూడా తన ఇన్ స్టా నుంచి వివాహ ఫొటోలు డిలీట్ చేయడం, ఈ వార్తలకు ఆజ్యం పోసినట్లు అయ్యింది. అలాగే, ఈ మధ్య ఎక్కువగా సింగిల్‌గా కనిపిస్తుంది.క ఈ వార్తల క్రమంలో ఈ బ్యూటీ నెట్టింట తెగ సందడి చేస్తుంది. తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది. తాజాగా చీరలో తన అందంతో అందరినీ మాయచేస్తుంది.ఇక ఈ వార్తల క్రమంలో ఈ బ్యూటీ నెట్టింట తెగ సందడి చేస్తుంది. తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది. తాజాగా చీరలో తన అందంతో అందరినీ మాయచేస్తుంది.

# ఐదు నెలల్లోనే 'పూరి సేతుపతి' సినిమా కంప్లీట్



దర్శకుడు పూరి జగన్నాథ్- విజయ్ సేతుపతి కాంబోలో రానున్న సినిమాపై అప్‌డేట్స్ మొదలయ్యాయి. దీని వర్కింగ్ టైటిల్‌గా 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పూర్తైనట్లు మేకర్స్ ఓ పోస్ట్ రిలీజ్ చేశారు. దీంతో పూరి, సేతుపతి ఫ్యాన్స్‌లో కొత్త ఆసక్తి మొదలైంది. ప్రస్తుతం దానికి సంబంధించిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.'పూరి- సేతుపతి' (వర్కింగ్ టైటిల్) సినిమాకు సంబంధించిన షూటింగ్ పనులు పూర్తైనట్లు ఒక పోస్ట్ విడుదల చేశారు. దాని కింద చిన్న క్యాప్షన్‌ను జత చేశారు. ఈ సినిమా కోసం ఎన్నో నెలలు కలిసి ప్రయాణించాం. ఎన్నో ఎమోషనల్? క్షణాలు, ఇంకెన్నో సంతోషకరమైన అనుభావలతో ఈ సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ చిత్రం నుంచి త్వరలోనే మరెన్నో వరుస అప్?డేట్లు రానున్నాయి. దీని కోసం అందరూ వేయిట్ చేయాలంటూ రాసుకొచ్చారు.ఒక ఫన్నీ వీడియోను చిత్ర బృందం రిలీజ్ చేసింది. అందులో చార్మి, పూరి,సేతుపతి వీడియో కాల్?లో మాట్లాడుతూ సినిమాపై తమకున్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. 'సేతు సార్ ఈరోజు ఈ సినిమా షూటింగ్ ఆఖరి రోజు మీరు ఎలా ఫీల్?అవుతున్నారు' అంటూ చార్మి అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానంగా 'నేను చాలా బాధగా ఫీల్‌అవుతున్నాను, దానికి తోడు పూరి సార్‌ను కూడా బాగా మిస్ అవుతాను. డైరెక్టర్‌తో పని చేయడం చాలా సంతోషంగా అనిపించింది. అలానే పూరి వేసుకున్న జాకెట్‌నాకు ఎంతో నచ్చింది' అంటూ ఫన్నీగా ముగించారు.పూరి ఈసారైనా! కొంతకాలంగా పూరి తెరకెక్కించిన సినిమాలు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్‌ను అందుకోలేక పోతున్నారు. లైగర్, డబుల్ ఇస్మార్ట్? శంకర్ సినిమాలు ఆశించినంత స్థాయిలో కలెక్షన్స్ సంపాదించలేక పోయాయి. దీంతో కొంత గ్యాప్ తీసుకున్న పూరి, విజయ్ సేతుపతితో టైఅప్ అయ్యారు. ప్రస్తుతం ఈ సినిమాతోనే గట్టి కమ్‌బ్యాక్ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మూవీ టైటిల్‌నే ఇంకా ఖరారు చేయలేదు. బెగ్గర్ అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ఐదు నెలల్లో పూర్తిఈ సినిమాను కేవలం ఐదు నెలల్లో పూర్తి చేశారు. దీనిని పాన్‌ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా సంయుక్త నటిస్తున్నారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. డిఫరెంట్ స్టోరీతో ఈసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో విజయ్? సేతుపతి కొత్త క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమా నుంచి ఎలాంటి రెస్పాన్స్?ను అందుకుంటుందో చూడాల్సి ఉంది.

# ఆ ఒక్కరు తప్ప అందరూ డేంజర్ జోన్‌లోనే



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 దాదాపు తుది దశకు వచ్చేసింది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే 12వ వారంలోకి అడుగు పెట్టింది. అంటే ఇక మూడు వారాల్లో ఈ షోకు ఎండ్ కార్డ్ పడనుందన్న మాట. కాగా గత వారం బిగ్ బాస్ హౌస్ లో అంతా ఫ్యామిలీ వీక్ సాగింది. వీకెండ్స్‌లో కంటెస్టెంట్స్‌కు రిలేటివ్స్, సెలబ్రిటీలు వచ్చి సందడి చేశారు. ఇక ట్విస్ట్ ఏంటంటే..గత వారం ఎలిమినేషన్ జరగలేదు. సంజన, దివ్య డేంజర్ జోన్ లో ఉన్నప్పటికీ సేవ్ అయ్యారు. ఇక పన్నెండో వారం ఎలిమినేషన్స్ కు సంబంధించి సోమవారం నామినేషన్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. అయితే ఈసారి చాలా డిఫరెంట్ గా నామినేషన్స్ ప్రక్రియను ప్లాన్ చేశారు. ఒకటి బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ప్రైవేట్‌గా, మరొకటి అందరి ముందు ఓపెన్‌గా కారణాలు చెప్పి నామినేట్ చేయడం. అయితే రెండు పద్ధతుల్లో నామినేషన్స్ జరిగినా ఈ ప్రక్రియ ఎప్పటిలాగే ఒక మినీ యుద్ధాన్ని తలపించింది. కంటెస్టెంట్స్ ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చారు. ప్రస్తుతం బిగ్ బాస్ హౌజ్‌లో 9 మంది కంటెస్టెంట్స్ ఉన్నారు. వీరిలో ఏకంగా 8 మంది నామినేషన్స్ లో నిలవడం గమనార్హం.తనూజ, కల్యాణ్ పడాల, సుమన్ శెట్టి, ఇమ్మాన్యుయేల్, డిమాన్ పవన్, సంజన, దివ్య నికితా, భరణి 12 వారం నామినేషన్స్ లో నిలిచారు. జబర్దస్త్ బ్యూటీ రీతూ చౌదరి కెప్టెన్ అయిన కారణంగా బిగ్ బాస్ తెలుగు 9 పన్నెండో వారం నామినేషన్స్ నుంచి సేఫ్ అయింది. కాగా ప్రస్తుతం ఈ ఎనిమిది మందిలో సంజన, దివ్యలే డేంజర్ జోన్ లో ఉన్నారని సమాచారం. ఎందుకంటే గత వారం వీరిద్దరికే తక్కువ ఓట్లు పడ్డాయి. దాదాపు ఎలిమినేట్ అవ్వాల్సిన పరిస్థితి. అయితే అదృష్టం కొద్దీ ఇద్దరూ సేవ్ అయ్యారు. అయితే ఈ వారం మాత్రం అలాంటి పరిస్థితి ఉండబోదని తెలుస్తోంది. దివ్య నికితా హౌస్ లో ఫైర్ బ్రాండ్ గా మారిపోయంది కాబట్టి ఆమె సేవ్ అయ్యే ఛాన్సుంది కానీ.. సంజన మాత్రం బ్యాగ్ సర్దుకోవాల్సిన పరిస్థితి ఉంది. డబుల్ ఎలిమినేషన్ ఉంటుంది కాబట్టి ఇద్దరూ ఎలిమినేట్ అయిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# చిన్న సినిమాకు ఊహించని కలెక్షన్లు



హీరోలు, హీరోయిన్లు కొత్తవాళ్లే.. డైరెక్టర్ కూడా కొత్తవాడే.. అయితేనేం స్టార్ హీరోల సినిమాలకు మించి కలెక్షన్లు సాధిస్తోంది రాజు వెడ్స్ రాంబాయి సినిమా. తద్వారా మరోసారి కంటెంటే కింగ్ అని నిరూపిస్తోంది. నవంబర్ 21న థియేటర్లలో విడుదలైన ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ లవ్ స్టోరీకి ఊహించని రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా యువత ఈ సినిమాను చూసేందుకు ఎగబడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబడుతోంది. మొదటి రోజే ఈ సినిమాకు దాదాపు కోటిన్నర కలెక్షన్స్ వచ్చాయి. ఆ తర్వాత వీకెండ్ కలిసి రావడంతో ఇప్పటివరకు అంటే మూడు రోజుల్లో ఈ మూవీకి సుమారు రూ.7.28 కోట్ల వసూళ్లు సాధించిందని ట్రేడ్ నిపుణలు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా నైజాంలో ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. రూ.5 కోట్లకు పైగా కలెక్షన్స్ అక్కడి నుంచే రాబట్టినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ లోనూ ఈ సినిమాకు మంచి కలెక్షన్లు వస్తుండడం విశేషం. మౌత్ టాక్ బలంగా ఉండడం, సోషల్ మీడియాలోనూ ఈ సినిమాపై చర్చ జరుగుతుండడం రాజు వెడ్స్ రాంబాయి సినిమాకు అనుకూలంగా మారింది. అందుకే చాలా చోట్ల ఈ సినిమాకు థియేటర్లను పెంచుతున్నారు. కాబట్టి రాబోయే రోజుల్లో ఈ ప్రేమకథా చిత్రం కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముంది.ఇక సోమవారం కూడా ఈ సినిమాకు సాలీడ్ బుకింగ్స్ వచ్చినట్లు తెలుస్తోంది. నాలుగో రోజు సాయంత్రం 5 గంటల వరకు రాజు వెడ్స్ రాంబాయి సినిమాకు 24 శాతం థియేట్రికల్ ఆక్యూపెన్సీ నమోదైంది. ఫస్ట్ షో, సెకండ్ షోలకు బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నాలుగో రోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా 2 కోట్ల రూపాయలు రాబట్టొచ్చని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. అంటే కేవలం నాలుగు రోజుల్లో రాజు వెడ్స్ రాంబాయి చిత్రం 10 కోట్ల మార్క్ అందుకుందన్నమాట.ఆమె శివమాలలో.. అతను అయ్యప్పమాలలో.. లవ్ బర్డ్స్ ఫొటోస్ వైరల్సాయిలు కాంపాటి అనే కొత్త దర్శకుడు తెరకెక్కించిన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో తేజస్వి రావు, అఖిల్ రాజ్ హీరో హీరోయిన్లుగా నటించారు. అలాగే సిద్దూ జొన్నలగడ్డ చైతూ జొన్నలగడ్డ విలన్ పాత్రలో అదరగొట్టాడు. వీరితో పాటు శివాజీ రాజా, అనితా చౌదరి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com